


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 345, పేజీలు - 08

శుక్రవారం, మే 9, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## హైడ్రా అంటే కూల్చివేతలే కాదు

### - హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభించిన సీఎం రేవంత్

- హైడ్రా వాహనాలు జెండా ఊపి ప్రారంభం
- విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గమన్న రేవంత్ రెడ్డి
- ఇతర మెట్రో నగరాల సమస్యలు హైదరాబాద్‌కు రాకుండా చూడటమే లక్ష్యం
- చెరువులు, నాలాల ఆక్రమణల నియంత్రణకు 'హైడ్రా' ఏర్పాటు
- ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణే 'హైడ్రా' ఉద్దేశం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో బుద్ధ భవన్ పక్కన ఏర్పాటు చేసిన హైడ్రా భవన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణలో చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడే చర్యలు కొనసాగుతాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వీటిని కాపాడుకోకుంటే మాత్రం భవిష్యత్‌లో అనేక విపరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అందుకే బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.

### హైదరాబాద్‌కు పునర్వైభవం

హైదరాబాద్‌లో జరిగిన హైడ్రా భవన్(హైడ్రా పోలీస్) ప్రారంభించిన తర్వాత మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా విద్యుక్త ధర్మంలో భాగంగా హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో చారిత్రక నగరం హైదరాబాద్ పరిరక్షణకు హైడ్రా ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. 1908లో వచ్చిన వరదలు నిజాం ప్రభుత్వాన్ని కదిలించాయని గుర్తు చేశారు. ఆనాడు వరదల నివారణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సహాయంతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లను నిజాం నిర్మించారని తెలిపారు. నగరాన్ని పునరుద్ధరించుకోవాలన్న ఆలోచనతోనే హైడ్రాను తీసుకొచ్చామని వెల్లడించారు.

### మెట్రో నగరాల్లో ఏం జరుగుతుందో చూస్తున్నాం

బెంగుళూరులో చెరువులను పరిరక్షించుకోకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి చూస్తున్నామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ముంబై, చెన్నై వరదలతో సతమతమవుతున్న పరిస్థితి కనిపిస్తోందని అన్నారు.

2లో..



## ఉద్రిక్తలకు తెరలేపింది పాకిస్థానే

### - పాక్ దాడులను తిప్పికొట్టామన్న భారత్

- జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి పాక్ కాల్పుల ఉద్ధృతి
- పాక్ కాల్పుల్లో 3 మహిళలు, 5 చిన్నారులతో సహా 16 మంది అమాయకుల మృతి
- దాయాది చర్యలకు భారత్ బలమైన సమాధానం ఇచ్చిందన్న మహిళా సైనికాధికారులు
- పాక్ సంయమనం పాటిస్తే, ఉద్రిక్తతలు పెంచబోమని స్పష్టీకరణ



**న్యూఢిల్లీ** పాకిస్తాన్ పౌరులను భారత్ టార్గెట్ గా చేసుకోలేదని భారత ఫారిన్ సెక్రటరీ విక్రమ్ మిస్త్రి ప్రకటించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల అంశంపై వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నర్ సోఫియా ఖురేషితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. పౌరులను లక్ష్యంగా చేసుకోలేదు, ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని కల్నల్ సోఫియా ఖురేషి స్పష్టం చేశారు. పాకిస్తాన్ భారత సైనిక స్థావరాలపై దాడి చేయడానికి ప్రయత్నించింది, ఆ ప్రయత్నాలను రక్షణ దళాలు తిప్పికొట్టాయని వింగ్ కమాండ్ వ్యోమికా సంగ్ తెలిపారు. ఎల్‌ఓసీ వెంబడి పాకిస్తాన్ కాల్పుల్లో 16 మంది అమాయకులు మరణించారన్నారు. భారతదేశం తీవ్రవాదాన్ని ఆపడానికి కట్టుబడి ఉందని దానికి పాకిస్తాన్ అంగీకరించాల్సి లఉందన్నారు. ఇప్పటికీ పాకిస్తాన్ భారీ ఫిరంగులను ఉపయోగించి ఎల్‌ఓసీ పై కాల్పులను తీవ్రతరం చేసిందని కల్నల్ సోఫియా ఖురేషి అన్నారు. అంతర్జాతీయ సమాజాన్ని పాకిస్తాన్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కల్నల్ సోఫియా ఆరోపించారు. ఉగ్రవాద శిబిరాలను పాకిస్తాన్ సైన్యమే పోషిస్తోందన్నారు. లాడెన్ ఎక్కడున్నాడని మసూద్ అజర్ ఎక్కుడున్నారని కల్నర్ సోఫియా ప్రశ్నించారు. పాకిస్తాన్ లో ఏం జరుగుతుందో ప్రపంచం అంతా తెలుసన్నారు.

2లో..

## భారత్ వైపు కన్నెత్తి చూస్తే నూకలు చెల్లినట్లే

### - పాకిస్తాన్‌కు రేవంత్ హెచ్చరిక




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తినిచ్చేందుకే సంఘీభావ ర్యాలీ నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్నిదెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. దేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లే ఇది మా హెచ్చరిక అని తెలిపారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతాం,

2లో..

## తెలంగాణ సరిహద్దులో పేలిన ల్యాండ్‌మైన్

### - ముగ్గురు పోలీసులు మృతి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లో ల్యాండ్‌మైన్ పేలింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు పోలీసులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ములుగు జిల్లా వాజేడు ప్రాంతంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని తెలియడంతో పోలీసులు ఆ ప్రాంతంలో కూంబింగ్

2లో..

## ఏపీ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు

- ఏపీ కేబినెట్ లో కీలక నిర్ణయాలు
- చెరువు మట్టిని రైతులకు ఉచితంగా తరలించేందుకు అనుమతి
- వేదికలపై తన పక్కన పవన్ కల్యాణ్ కూర్చునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో రాష్ట్ర రాజధాని స్థానంలో అమరావతి పేరును అధికారికంగా చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులను ప్రారంభించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేబినెట్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. అలాగే ఇటీవల జరిగిన 47వ సీఆర్డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ) సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు భూ కేటాయింపులకు కూడా ఈ సమావేశంలో ఆమోదం లభించింది. ఇటీవల భారత త్రివిధ దళాలు విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌ను కేబినెట్ ప్రత్యేకంగా అభినందించింది. దేశ భద్రత కోసం సైనికులు చేసిన సాహసోపేతమైన చర్యలను కొనియాడింది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాల అమలు, వాటి పురోగతిపై కేబినెట్‌లో చర్చించారు. రాష్ట్రంలోని తీరప్రాంత భద్రతను మరింత పటిష్టం చేయడం, రక్షణ రంగ పరిశ్రమల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా సమగ్ర సమీక్ష

2లో..

## రాసిపెట్టుకోండి.. ఎవరినీ వదలం

### - వైఎస్ జగన్ మాస్ వార్నింగ్

- వైసీపీ కార్యకర్తలను వేధిస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టబోమన్న జగన్
- పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచన
- జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని హామీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలను అధికారులు, పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. తాజాగా వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలతో పాటు

2లో..

## ఏపీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం

### - ఈడీ కేసు నమోదుకు రంగం సిద్ధం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజకీయవర్గాల్లో పెను సంచలనంగా మారిన లిక్కర్ స్కాంలో ఈడీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీఐడీ సిట్ దర్యాప్తు చేస్తున్నకేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఈడీ లేఖ రాసింది. నిందితులను విచారించడానికి విజయవాడ సీపీ అనుమతి కోరుతూ లేఖ రాసింది. ఎఫ్ఐఆర్ తో పాటు సీజ్ చేసిన బ్యాంక్ అకౌంట్ల వివరాలుతో అరెస్టు చేసిన వారి డీటైల్స్ దర్యాప్తులో తేలిన నగదు లావాదేవీల వివరాలుతో సహా మొత్తం వివరాలు అందించాలని ఈడీ కోరింది.

2లో..

## ఉత్కంఠ రేపుతున్న ఓల్డ్ సిటీలో మిస్ వరల్డ్ వాక్

### - చార్మినార్ రోడ్లపై 120 దేశాల అందెగత్తెలు




**హైదరాబాద్** 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న సందర్భంగా వివిధ దేశాల నుండి అందాల భామలు హైదరాబాద్ నగరానికి చేరుకుంటున్నారు. ఇప్పటికే మిస్ కెనడా ఎమ్మా మోసెరిన్, మిస్ బ్రెజిల్ జెన్సికా పెడ్రోసో, మిస్ సౌత్ ఆఫ్రికా జోయిలెజ్ జాన్సెన్ వాన్ రెన్స్‌బర్గ్, మిస్ పోర్చుగల్, అమెలియా ఆంటోనియోతో పాటు మిస్ వరల్డ్ ఛైర్‌పర్సన్ జూలియా మోర్లీ, ఆర్గనైజర్ జోనాథన్

2లో..

## యుద్ధానికి దిగిన పాక్

### భారత్‌పై మిస్సైళ్లతో దాడి

### - ధర్మశాల ఐపీఎల్ మ్యాచ్ రద్దు

2లో..



## నోట్ల కట్టల జడ్జిపై సీజేఐ కీలక నిర్ణయం

### - కేంద్రానికి సిఫార్సు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో అనధికారిక నగదు లభ్యమైందన్న ఆరోపణలపై జరిగిన అంతర్గత విచారణ నివేదికను భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి పంపారు. ఈ పరిణామం సదరు జడ్జిపై ఆరోపణలు ప్రాథమికంగా విశ్వసనీయమైనవిగా కమిటీ భావించిందనే దానికి సంకేతంగా నిలుస్తోంది. జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిమాపక చర్యల సమయంలో భారీగా నగదు బయటపడిందన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణ జరిపింది. ఈ నెల 3న కమిటీ తన నివేదికను సమర్పించగా, జస్టిస్ వర్మ ఈ నెల 6న తన స్పందనను అందజేశారు. ఈ రెండింటినీ సీజేఐ రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలకు పంపినట్లు సుప్రీంకోర్టు ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్గత విచారణ ప్రక్రియ ప్రకారం, ఆరోపణలలో నిజం ఉందని కమిటీ తేల్చితే, సంబంధిత న్యాయమూర్తిని రాజీనామా చేయాలని లేదా స్వచ్ఛంద

2లో..

# ఉద్రిక్తలకు తెరలేపింది పాకిస్థానే

పాకిస్తాన్ తప్పుడు సమాచరాన్ని వ్యాప్తి చేస్తోందన్నారు. పహల్గాం దాడితో మొదటగా ఉద్రిక్తతలు పెంచింది పాకిస్తానేనని ఫారిన్ సెక్రటరి విక్రమ్ మిస్త్రి ప్రకటించారు. పాకిస్తాన్ చేసిన దాడికి సంబందించిన ఆధారాలు ఉన్నాయన్నారు. వాటి డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు సేకరించామని ఆధారాలుగా ఐక్యరాజ్య సమితికి అందిస్తామన్నారు. చనిపోయిన ఉగ్రవాదులకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేశారని విక్రమ్ మిస్త్రి ఫోటోలు చూపించారు. ప్రార్థనా స్థలాలను ఉగ్రవాద కేంద్రాలుగా మార్చారని మండిపడ్డారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లో ఉగ్రవాదులపై దాడి చేశాం తప్ప,ఎలాంటి ప్రాజెక్టులు,మౌలిక సదుపాయాలపై దాడులు చేయలేదని స్పష్టం చేశారు. లాహోర్ లో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను నాశనం చేశామని స్పష్టం చేశారు. ప్రపంచంలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులు పాకిస్తాన్ లో ఉన్నారని విక్రమ్ మిస్త్రి గుర్తు చేశారు. జమ్మూకశ్మీర్ లో సిక్కులను పాక్ టార్గెట్ చేసిందన్నారు. మూడు గురుద్వారాలపై దాడి చేసిందన్నారు.పాకిస్తాన్ లోని సరిహద్దు దాడుల్లో పదహారు మంది పౌరులు చనిపోయారుని ఫోటోలను చూపించారు విక్రమ్. పహల్గాం దాడి ఘటనలపై అంతర్జాతీయ దర్యాప్తునకు పాక్ మొగ్గుచూపుతోందన్నారు. ఆధారాలు ఇవ్వాలని అడుగుతోందని గతంలో ఎన్నో దాడులపై ఆధారాలు ఇచ్చినా ఇంత వరకూ దర్యాప్తు పూర్తి చేయలేదని విక్రమ్ గుర్తు చేశారు.

# భారత్ వైపు కన్నెత్తి చూస్తే నూకలు చెల్లినట్లే

మేం శాంతి కాముకులం, అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే వారికి ఆపరేషన్ సిందూర్ తో సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు.బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి మహాత్మా గాంధీ అమరులయ్యారని, ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈ రోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నామని గుర్తు చేశారు.పరేషన్ సిందూర్ వంటి వాటి ద్వారా మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి భారత వీర జవాన్లకు ఉందని అన్నారు. ఆ వీర జవాన్లకు 140 కోట్ల మంది భారతీయులు అండగా ఉంటారని అన్నారు. ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక గొప్ప దేశంగా నిలబడిందని, భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దని పేర్కొన్నారు. పహల్గాంలో మహిళల సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్ సరైన జవాబు అని తెలిపారు. భారత్ తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదని హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉందన్నారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకుంటే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లేనని, ఈ భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లేని అన్నారు. 140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటేనని అన్నారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటంలో అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, సైన్యానికి సంఘీభావంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి నగరంలోని యువత పెద్ద ఎత్తున తరలి వచ్చింది. సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. పహల్గామ్ టెర్రరిస్టుల దాడిలో అమరులైన వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు.

# తెలంగాణ సరిహద్దులో పేలిన ల్యాండ్‌మైన్

చేపట్టారు. పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు వ్యూహాత్మకంగా వారిని ఒక మందుపాతర ఉన్న ప్రదేశానికి వచ్చేలా చేశారు. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకోగానే మావోయిస్టులు ఒక్కసారిగా ల్యాండ్‌మైన్‌ను పేల్చారు. ఈ శక్తివంతమైన పేలుడు ధాటికి ముగ్గురు పోలీసులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. ఈ దాడి జరిగిన వెంటనే ఉన్నతాధికారులు అదనపు బలగాలను సంఘటనా స్థలానికి తరలించారు. ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. మృతి చెందిన పోలీసుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో పోలీసు శాఖలో తీవ్ర విషాదం నెలకొంది. మావోయిస్టుల ఈ దుశ్చర్యను పలువురు ఖండిస్తున్నారు. గత కొంతకాలంగా ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు అధికంగా ఉన్నట్లు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అమాయక పోలీసులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం మావోయిస్టుల పిరికిపంద చర్య అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై తెలంగాణ , ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఉన్నత పోలీసు అధికారులు సమావేశమై తదుపరి చర్యలపై చర్చిస్తున్నారు. గత కొన్ని గంటల క్రితమే తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లోని కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కర్రె గుట్టల వద్ద భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో దాదాపు 22 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బలగాలు, మావోయిస్టుల మధ్య ఇంకా ఎదురుకాల్పులు జరుగుతూనే ఉన్నాయి. ఆ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుండగా.. తాజాగా వాజేడు మండలంలోని అడువుల్లో మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మృతి చెందారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఏపీ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు

నిర్వహించారు. మరోవైపు మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, వేట నిషేధ సమయంలో వారికి అందించే ఆర్థిక సహాయాన్ని పెంచేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో మెగా ఈవెంట్స్‌ను నిర్వహించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలోని మున్సిపల్ శాఖ పరిధిలో 281 అభివృద్ధి పనులను హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఇది ఉపయోగపడనుంది. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏపీ పర్యటన సందర్భంగా ప్రధాన వేదికపై సీటింగ్ ఏర్పాట్ల అంశం కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేసినట్లు సమాచారం. కేంద్ర మంత్రులను ఒకవైపు, రాష్ట్ర మంత్రులను మరోవైపు కూర్చోబెట్టేలా ప్రోటోకాల్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. తన పక్కన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆసీనులయ్యేలా ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని సీఎం స్పష్టం చేసినట్లు తెలిసింది. జలవనరుల శాఖ పరిధిలో కంపెనీల చట్టం కింద జల హారతి కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని చెరువులలో పూడికతీత ద్వారా లభించే మట్టిని రైతులు తమ పొలాలకు ఉచితంగా తరలించుకునేందుకు అనుమతిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో అర్బన్ డిజైన్ ప్లానింగ్ సెల్ ఏర్పాటుకు, అలాగే పర్యాటక ప్రాజెక్టులలో ఉద్యోగ ఆధారిత ప్రోత్సాహకాలు అందించేందుకు కూడా కేబినెట్ ఆమోదముద్ర వేసింది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న 3 బిల్లులను ఉపసంహరించుకునే ప్రతిపాదనకు కూడా మంత్రివర్గం అంగీకరించింది. అయితే ఆ బిల్లులకు సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఉత్కంఠ రేపుతున్న ఓల్డ్ సిటీలో మిస్ వరల్డ్ వాక్

మార్నా కూడా హైదరాబాద్ చేరుకున్నారు. రానున్న రోజుల్లో దాదాపు 116 దేశాల నుండి మరికొందరు కంటెస్టెంట్లు నగరానికి రానున్నారు. మే 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే జరగనుండగా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం హైదరాబాద్‌కు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకురానుంది. కంటెస్టెంట్లు చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, పోచంపల్లి వంటి పలు చారిత్రక, పర్యాటక ప్రదేశాలను సందర్శించనున్నారు. పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. తెలంగాణ యొక్క గొప్ప సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఇండియా, పాక్ ఉద్రిక్తతలతో భద్రత కట్టుదిట్టం..

చార్మినార్ వీధుల్లో 120 దేశ్శాలకు పైగా మిస్ వరల్డ్ ప్రతినిధులు హెరిటేజ్ వాక్ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సాధారణ రోజుల్లో సైతం సమస్యాత్మక ప్రాంతం కావడం, అందులోనూ ప్రస్తుతం ఇండియా,పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్న నేథపథ్యంలో ఓల్డ్ సిటీ హెరిటేజ్ వాక్ పై తెలంగాణ పోలీసుశాఖ ప్రత్యేక దృష్టిసారించింది. ఇప్పటికే హైదరాబాద్ కు ఉగ్రవాదుల నుండి దాడుల ముప్పు పొంచి ఉండటంతో , త్షేడా వస్తే ప్రపంచ దేశాల ముందు హైదరాబాద్ తోపాటు దేశ ఖ్యాతి దెబ్బతినే అవకాశం ఉండటంతో ప్రభుత్వం హెరిటేజ్ వాక్ ను సీరియస్ గా తీసుకుంది. మిస్ వరల్డ్ ప్రతినిధులు వాక్ చేసే ప్రాంతాన్ని ఇప్పటి నుండి పోలీసులు క్షున్నంగా పరిశీలిస్తున్నారు. కొత్త వ్యక్తుల రాకపోకలపై నిఘాపెట్టారు. హెరిటేజ్ వాక్ కు 24 గంటల ముందునుండే భద్రతా బలగాలు హెరటేజ్ వాక్ జరిగే ప్రాంతాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకోనున్నాయి. మొత్తంగా ఓల్డ్ సిటీలో 120దేశాల ప్రతినిధులు వాక్ ఉత్కంఠగా మారింది.

# నోట్ల కట్టల జడ్జిపై సీజేఐ కీలక నిర్ణయం

పదవీ విరమణ తీసుకోవాలని సీజేఐ సూచిస్తారు. న్యాయమూర్తి అందుకు నిరాకరిస్తే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(4), ఆర్టికల్ 218 ప్రకారం తొలగింపు ప్రక్రియతో సహా తదుపరి చర్యల కోసం సీజేఐ రాష్ట్రపతికి, ప్రధానికి లేఖ రాస్తారు. అంతకుముందు, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ ప్రాథమిక నివేదిక సమర్పిస్తూ, "ఈ మొత్తం వ్యవహారంపై లోతైన దర్యాప్తు అవసరం" అని అభిప్రాయపడ్డారు. వివాదం వెలుగులోకి వచ్చిన తర్వాత, అప్పటి ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వర్మను ఆయన మాతృ హైకోర్టు అయిన అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. సీజేఐ ఆదేశాల మేరకు ఆయనకు ప్రస్తుతం ఎలాంటి విధులు కేటాయించడం లేదు. కాగా, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఇచ్చిన సమాధానంలో, జస్టిస్ వర్మ తాను ఎలాంటి నగదు నిల్వ చేయలేదని ఖండించారు. స్టోర్ రూమ్ సిబ్బందికి అందుబాటులో ఉంటుందని, దానికి తాళం వేసి ఉండదని తెలిపారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు తాను ఢిల్లీలో లేనని, ఎలాంటి నగదు స్వాధీనం చేసుకోలేదని పేర్కొన్నారు. తనను ఇరికించేందుకే ఈ కుట్ర పన్నారని ఆయన ఆరోపించారు.

# యుద్ధానికి దిగిన పాక్ భారత్‌పై మిస్సైళ్లతో దాడి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ భారీ ఎత్తున దాడికి పాల్పడుతోంది. తొలుత డ్రోన్లతో దాడి చేసింది. ఆ తరువాత మోర్టార్ షెల్స్‌తో విరుచుకుపడుతోంది. జనావాసాలపై షెల్స్ సంధిస్తోంది. సరిహద్దు గ్రామాలు, భారత ఆర్మీ పోస్టులు లక్ష్యంగా కాల్పులకు తెగబడుతోంది. ప్రత్యేకించి– జమ్మూలో పలు ప్రాంతాల్లో పాకిస్తాన్ భూభాగంపై నుంచి పదుల సంఖ్యలో డ్రోన్లు జమ్మూ వైపు దూసుకుని రావడం కనిపించింది. డ్రోన్లతో దాడికి దిగింది పాకిస్తాన్ ఆర్మీ. ఉధంపూర్, జమ్మూ, అఖ్నూర్, పఠాన్‌కోట్ వైపు దూసుకొచ్చాయి అవి. యుద్ధంలో వినియోగించే స్వార్న్ డ్రోన్లను పాకిస్తాన్ ఆర్మీ ప్రయోగించినట్లు భారత సైనిక వర్గాలు ప్రాథమికంగా నిర్ధారించాయి.డ్రోన్లు భారత్ వైపు దూసుకుని రావడం మొదలుపెట్టిన కొన్ని క్షణాల వ్యవధిలోనే జమ్మూ కాశ్మీర్ అంతటా సైరన్ మోతలు మోగించింది భారత ఆర్మీ. సాధారణ పౌరులకు ముందస్తు హెచ్చరికలను జారీ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండకూడదనడానికి సూచికగా సైరన్ మోతలు మోగించింది. వరుసబెట్టి వస్తోన్న డ్రోన్లను భారత ఆర్మీ ఎక్కడికక్కడ అడ్డుకుంటోంది. వాటితో ఇంటర్‌సెప్ట్ అయింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూల్చివేస్తోంది. అదే సమయంలో బ్లాక్ అవుట్‌ను కూడా నిర్వహించింది. చీకటి ఆవరించిన జమ్మూ కాశ్మీర్ గగనతలంపై డ్రోన్లు దూసుకుని వచ్చే వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ తరువాత కొద్దిసేపటికే నియంత్రణ రేఖ వెంబడి గల సరిహద్దు గ్రామాలు, భారత ఆర్మీ పోస్టులపై విరుచుకుపడుతోంది. మిస్సైళ్లను సంధించింది. సత్వారి, సాంబ, ఆర్ఎస్ పురా, ఆర్నియా సెక్టార్లల్లో మిస్సైళ్లను సంధించింది. వీటిని భారత ఆర్మీ మధ్యలోనే నేల కూల్చివేసింది.అదే సమయంలో కుప్వారా, బారాముల్లా జిల్లాల్లో కాల్పుల మోత మోగుతోంది. పాకిస్తాన్ భూభాగంపై నుంచి మోర్టార్ షెల్స్ రివ్వుమంటూ దూసుకొస్తోన్నాయి. జనావాసాలపై పడుతోన్నాయి. ఇప్పటివరకు ఎంత మేర నష్టం సంభవించిందనేది ఇంకా తెలియరావట్లేదు. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడి చోటు చేసుకున్న మరుసటి రోజు నుంచి క్రమం తప్పకుండా పాకిస్తాన్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూ వస్తోంది. ప్రతి రోజూ అర్ధరాత్రి వేళ– భారత ఆర్మీ పోస్టులపై తేలికపాటి ఆయుధాలతో కాల్పులు జరుపుతూ వచ్చింది. బుధవారం రాత్రి దీని తీవ్రతను పెంచింది. మోర్టార్ షెల్స్, ఆర్టిలరీ గన్స్‌తో సరిహద్దు గ్రామాలపై కాల్పులు జరిపింది పాక్ సైన్యం. ఈ దాడుల్లో 13 మంది సాధారణ పౌరులు మరణించారు. 44 మంది తీవ్రంగా గాయపడ్డారు. పూంచ్‌లోని కృష్ణ ఘాటి, షాపూర్, మన్‌కోర్, జమ్మూ సెక్టార్ రాజౌరి జిల్లాలోని లామ్, మన్జా కోర్, కాశ్మీర్ సెక్టార్ కుప్వారా జిల్లాలోని కర్నా, యూరి, తంగ్ధర్, బారాముల్లా వంటి జిల్లాల సరిహద్దు గ్రామాల నివాసితులపై భారీ షెల్లింగ్ దాడులు సాగించింది పాకిస్తాన్ ఆర్మీ.ఇప్పుడు దీన్ని తీవ్రతరం చేసింది. కుప్వారా, బారాముల్లా జిల్లాల్లో కాల్పుల మోత మోగుతోంది. పాకిస్తాన్ భూభాగంపై నుంచి మోర్టార్ షెల్స్ రివ్వుమంటూ దూసుకొస్తోన్నాయి. జనావాసాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు సాగిస్తోంది. భారత సైన్యం దీన్ని సమర్థవంతంగా తిప్పి కొడుతోంది. దీని తీవ్రతను దృష్టిలో పెట్టుకుని హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ అర్ధాంతరంగా రద్దయింది. ఢిల్లీ కేపిటల్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్ ఇది. తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్ 10.1 ఓవర్లల్లో ఒక వికెట్ నష్టానికి 122 పరుగులు చేసిన సమయంలో మ్యాచ్ నిలిపిపోయింది. తొలుత బ్యాడ్ లైట్ వల్ల మ్యాచ్ ఆగిపోయినట్లు సమాచారం ఇచ్చారు. ఆ తరువాత స్టేడియం మొత్తాన్ని కూడా ఖాళీ చేయాలంటూ హిమాచల్ ప్రదేశ్ క్రికెట అసోసియేషన్ ప్రతినిధులు ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు. ఆ కొద్దిసేపటికే మ్యాచ్ రద్దయినట్లు ప్రకటించారు. అప్పటికే జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో కాల్పులు మొదలయ్యాయి కూడా.

# ఏపీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం

పీఎంఎల్ఏ సెక్షన్ కింద కేసులు నమోదు చేయనున్నారు. ఏపీలో లిక్కర్ స్కాంలో నగదు లావాదేవీలు చేయడం ద్వారా మొత్తం స్కాంను నడిపించారని సీఐడీ సిట్ చెబుతోంది. ఈ వ్యవహారంలో సీఐడీ సిట్ చాలా వరకూ వివరాలు సేకరించింది. వరుసగా అరెస్టులు చేస్తోంది. ఈ కేసులో కీలకమైన వ్యక్తులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ తమను అరెస్టు చేయకుండా చూడాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దీంతో వారి కోసం సిట్ వెదుకుతోంది. వారు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారి ఇళ్లల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు కోసం చాలా కాలంగా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. గతంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ కేసును ఈడీకి రిఫర్ చేస్తున్నట్లుగా చెప్పారు. అవినీతి వ్యవహారంలో రాష్ట్ర సిట్ చర్యలు తీసుకుంటుంది. వేల కోట్ల మనీలాండరింగ్ ఇష్యూలో ఈడీ చర్యలు తీసుకుంటుంది. ఆర్థికలావాదేవీలు, అక్రమ నగదు లావాదేవీలు, సూట్ కేసు కంపెనీల గుట్టు ఇప్పటికే బయటపడటంతో నిందితులు అంతా ఇరుక్కుపోయినట్లుగా భావిస్తున్నారు. మరో వైపు ఈ కేసులో సీబీఐ విచారణ చేయించాలని టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ లేఖ రాశారు. సీబీఐకి రాసిన అధికారిక లేఖలో విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ రూ.3600 కోట్లకు పైగా విలువైన భారీ మద్యం కుంభకోణంపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని కోరారు. రాష్ట్ర వనరులు మరియు ప్రజారోగ్యానికి సంబంధించిన ఇంత భారీ కుంభకోణం ఎలా అదుపు లేకుండా పోయిందని ప్రశనించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నిజం తెలుసుకునే హక్కు ఉందని నిందితుల్ని కఠినంగా శిక్షించాల్సి ఉందన్నారు. ఈ కుంభకోణం తీవ్రత, పరిమాణం , అంతర్రాష్ట్ర ఆర్థిక చిక్కులను దృష్టిలో ఉంచుకుని, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) వెంటనే దర్యాప్తును చేపట్టి, సమగ్రమైన నిష్పాక్షికమైన దర్యాప్తును కోరారు.

# రాసిపెట్టుకోండి.. ఎవరినీ వదలం

ఆయా జిల్లాల ముఖ్య నేతలతో వైఎస్ జగన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టే వారిని ఎవ్వరినీ వదలమని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ కార్యకర్తలు పడుతున్న బాధలు చూస్తున్నానని ఈ సందర్భంగా తాను హామీ ఇస్తున్నానని వైఎస్ జగన్ తెలిపారు. కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశానని అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వెల్లడించారు. ఎవ్వరినీ వదలం ఎక్కడున్నా వదలమని తేల్చి చెప్పారు. కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులకు జగన్ సూచించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని చట్టం ముందు నిలబెడదామని పేర్కొన్నారు.ఇప్పుడు ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న దుర్మార్గం వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుందని జగన్ తెలిపారు.

అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు, ఆరోజు ఎక్కడ ఉన్నా ఒకవేళ రిటైర్ అయినా ఇంకా సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. అప్పుడు మామూలుగా ఉండదని మాస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రశ్నించకూడదని నిరంకుశత్వం, డైవర్షన్ తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు, సంబంధం లేని కేసుల్లో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ప్రజల్లో చులకన అయ్యారు కాబట్టే చంద్రబాబు ఇవన్నీ చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు.ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని దీంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని జగన్ తెలిపారు.

ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా వెంటనే వాటిని పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఒకరోజు తిరుపతి లడ్డూ అని, ఇంకోరోజు సినీ నటి కేసు అని ప్రజలను ఏమార్చుతున్నారని మండిపడ్డారు. కూటమి నేతలకు ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేదని ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేరని అన్నారు. విద్యార్థులు, రైతులు, యువత, పింఛన్‌దారులు తమ డబ్బులు ఏమయ్యాయని అడుగుతారని ఎన్నికల ముందు మాట ఇచ్చి, ఇప్పుడు మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి వచ్చిందని వైఎస్ జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# హైడ్రా అంటే కూల్చివేతలే కాదు

కాలుష్యాన్ని నియంత్రికపోవడంతో ఢిల్లీలో పార్లమెంట్ నుంచి పాఠశాల వరకు సెలవులు ప్రకటిస్తున్న పరిస్థితి వివరించారు. మెట్రో నగరాలు నివసించడానికి యోగ్యం కాని నగరాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతిని కాపాడుకోకపోతే హైదరాబాద్‌లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని వార్నింగ్ ఇచ్చారు.

## హైడ్రా అంటే కూల్చివేతలే కాదు

హైదరాబాద్‌లో అలాంటి దుస్థితి రాకుండా ఉండేందుకే ఎవరేం అనుకున్నా హైడ్రా తీసుకొచ్చామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. చెరువులు ఆక్రమిస్తే ఎంతటివారినైనా హైడ్రా ఉపేక్షించదని మరోసారి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌లో చిన్న వర్షం వస్తే కాలనీలకు కాలనీలే మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా అంటే కేవలం కూల్చివేతలే కాదని రోడ్డుపై నీరు నిలవకుండా, విద్యుత్ పునరుద్ధరణ జరిగేలా, వర్షాలు పడిన సమయంలో ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేసే బాధ్యత చూసుకుంటోందని తెలిపారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో కూడా ముందు ఉంటుందని అన్నారు.

## హైడ్రా విషయంలో వెనక్కి తగ్గేదే లేదు

నగరంలో చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురయ్యాయని రేవంత్ అన్నారు. కొందరు రోడ్లను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వీటిని నియంత్రించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. నగరాన్ని ఇలాగే నిర్లక్ష్యంగా వదిలేద్దామా? అని ప్రజలను ఆడిగారు. అందుకే హైడ్రాను ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. హైడ్రా ద్వారా చెరువులను కాపాడి వాటిని పునరుద్ధరిస్తున్నామన్నారు. చెరువులను, నాలాలను, మూసీని ఆక్రమించుకున్న వారికే హైడ్రా అంటే కోపంగా ఉందని చెప్పుకొచ్చారు. అలాంటి కొంతమంది ఈ నిర్ణయాలను వ్యతిరేకించినా ప్రజల కోసం మేం వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

## కబ్జాలు చేసుకున్న వాళ్లకే బాధ

"పునరుద్ధరించుకుంటామంటే కొందరికి బాధైతుంది, ప్రకృతిని కాపాడుతామంటే కొందరికి దుఃఖం వస్తుంది. ఆక్రమణలు తొలగిస్తుంటే రియల్ ఎస్టేట్ పడిపోతుందని మాట్లాడుతున్నారు. అసలు మీ బాధ ఎంది? వాళ్ళు కడుపు నిండా విషం నింపుకుని ప్రభుత్వాన్ని ముందుకు వెళ్ళనివ్వకుండా చేస్తున్నారు. ప్రజలకు మేలు జరగొద్దని చూస్తున్నారు. గుజరాత్ లో సబర్మతి, యూపీలో గంగా నది, ఢిల్లీలో యమునా నదిని వాళ్లు ప్రక్షాళన చేసుకుంటున్నారు. కానీ మేం మూసీని పునరుద్ధరణ చేస్తామంటే అడ్డుకుంటున్నారు. బీజేపీ నాయకులు చేస్తే కరెక్టు.. తెలంగాణలో కాంగ్రెస్ చేస్తే తప్పా.? నాపై కక్ష ఉంటే నాపై చూపండి. ప్రజలకు మేలు జరిగే పనులను అడ్డుకోవద్దు. వారసత్వ సంపదను కాపాడుకుని నగరాన్ని పునరుద్ధరించుకుందాం. అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైడ్రా అధికారులకు కూడా కొన్ని సూచనలు చేశారు. పేదల పట్ల మానవీయ కోణంతో, సానుభూతితో వ్యవహరించాలన్నారు. పేదలకు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. పెద్దల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

## ఏ సమస్య అయినా హైడ్రా దృష్టికి తేవచ్చు: రంగనాథ్

ఈ హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని సమస్యలపై ఎవర్ని సంప్రదించాలో ప్రజలకు చాలా కన్ఫ్యూజన్ ఉంటుందని అలాంటి సమస్యలను రంగనాథ్ చెప్పారు. ఈ సమస్యే పరిష్కరించాలి, ఇది మా పరిధిలోకి రాదు అనేదేం పెట్టుకోలేదన్నారు. ఎలాంటి సమస్యనైనా హైడ్రా దృష్టికి తీసుకురావచ్చని వివరించారు. హైడ్రా వచ్చినప్పటి నుంచే చెరువులు, నాలలు, రోడ్లు, ఇతర ప్రభుత్వ భూముల కబ్జాలు తగ్గిపోయాయని తెలిపారు. ఇకపై దీన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని వివరించారు.

## పద్మశాలి మండల యూత్ అధ్యక్షుడిగా
# వేముల సత్యనారాయణ



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్లజిల్లా,బోయినిపల్లి మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా తడగొండ గ్రామానికి చెందిన వేముల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ధ్యావనపల్లి కనకరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, "పద్మశాలిల సన్నాహక శక్తిని సమిష్టిగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత నాకు లభించింది. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. నా పదవికి పూర్తి న్యాయం చేస్తాను" అని స్పష్టం చేశారు. తన ఎన్నికకు సహకరించిన మండల పద్మశాలి సంఘ అధ్యక్షుడు, కార్యదర్శి సహా తడగొండ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులకు,కుల బంధువులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పొంగులేటి శ్రీనన్న, మాధురి వదినమ్మ దంపతులకు
# పెళ్లిరోజు శుభాకాంక్షలు : చీకటి కార్తీక్



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వివాహ వార్షికోత్సవ సందర్భంగా భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పొంగులేటి శ్రీనన్న మాధురి వదినమ్మ లతో కేక్ కటింగ్ చేయించి వారికి శుభాకాంక్షలు తెలిపారు...

# సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి

**సీనియర్ బాస్కెట్ బాల్ కోచ్ జాన్సన్ డేవిడ్(బాబు)**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రభావిత ప్రాంత పిల్లలు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు సిఈఆర్ క్లబ్ ప్రాంగణంలో నీ బాస్కెట్ బాల్ కోర్టులో ఉచిత బాస్కెట్ బాల్ విభాగంలో మే 20 వరకు జరిగే ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించుచున్నారు. దీనిలో భాగంగా ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ బాస్కెట్ బాల్ కోచ్ లు జాన్సన్ డేవిడ్(బాబు) జబ్బర్ లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపుకు నన్ను మరియు జబ్బర్ ను కోచ్ లు గా బాధ్యతలు ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ద్వారా బాల బాలికలు ఎంతో విలువైన ఈ వేసవి సెలవులను వృధా చేయకుండా, మానసిక ఉల్లాసానికి, ఉపయోగపడే ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వేసవి శిక్షణా శిబిరం అనుభవజ్ఞులైన కోచ్ ల ద్వారా ప్రతి రోజు ఉదయం 6.00 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5.30 గంటల 7.00 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీరం దృఢంగా తయారవుతుందన్నారు. బాస్కెట్ బాల్ సమ్మర్ క్యాంప్ కు ప్రస్తుతం 80మంది బాలబాలికలు హాజరవుతున్నారని, ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం అవార్డు అందుకున్న డాక్టర్ కంబాల శివలీల

- ప్రతిఒక్కరు చేతనైన సహాయం చేయాలని విజ్ఞప్తి
- మనకున్నంతలో లేదా దాతల ద్వారా పేదవాళ్లకు సహాయం చేయాలని విజ్ఞప్తి



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) నల్గొండ నియోజకవర్గం కనగల్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత డాక్టర్ కంబాల శివలీల సమాజానికి చేస్తున్న సేవలను సంజోష్ గుర్తించి ముఖ్య అతిథులు ఇటికల పురుషోత్తం(అఫ్ ది తెలంగాణ కౌన్సిల్ అఫ్ హైయర్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ అఫ్ తెలంగాణ),పృథ్వి(యాక్టర్),కేశవ జగదీష్(పుష్ప యాక్టర్),రచ్చ రవి (యాక్టర్),సందీప్ మద్దెల(కా మూవీ డైరెక్టర్),దైవజ్ఞ శర్మ,డాక్టర్ ముషారఫ్ ఆలీ ఖాన్,వంశీకృష్ణ, సతీష్ రెడ్డి,కేశవ చేతుల మీదుగా జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం అవార్డును అందించడం జరిగింది.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ శివలీల మాట్లాడుతూ చాలావరకు సేవా అనే మార్గంలో చేసింది కొంత చేసుకునేది కొండొంత.వారి వారి స్వార్ధ ఎదుగుదల కోసం సేవా అనే ముసుగులో వస్తున్నారని వాపోయారు.మీకున్నంతలో పేదవాళ్లకు చేతనైన సహాయం చేసి ఆకలిని వారి ప్రాణాలను కాపాడాలని ప్రతియొక్క భారతీయులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.ఫిలిం ఫెస్టివల్ అవార్డును అందుకున్న డాక్టర్ కంబాల శివలీల ను పలువురు అభినందించారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

- బోయినిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతల వేడుకల ఉత్సాహం



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58 వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలు అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్, టపాసుల మోతతో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కూస రవీందర్ మాట్లాడుతూ "మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఎంతో కాలం ప్రజాసేవ చేయాలి. మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి" అంటూ వేములవాడ రాజన్నను ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు సంబ లక్ష్మీరాజం, ఏనుగుల కనకయ్య, బొలుమాల శంకర్, నాగుల వంశీ, అనుముల హరికృష్ణ, పిట్టల రమేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి"

- బోయినిపల్లిలో శ్రీరాముడి ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక పూజలు
- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పర్శరాం



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండల కేంద్రంలో పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత్ ప్రారంభించిన "ఆపరేషన్ సింధూర్" విజయవంతం కావాలని కోరుతూ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ రామాలయంలో గురువారం భాజపా శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పర్శరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భారత త్రివిధ దళాలకు శ్రీరాముని దివ్యాశీస్సులు లభించాలని ప్రార్థనలు చేశారు. యుద్ధం విజయం సాధించాలనే ఆకాంక్షతో పాటు, మన సైనికులు సురక్షితంగా ఉండాలని, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి, నాయకులు కిరణ్ రాజూరి, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, చిలుముల రమేష్, భూమ్ రెడ్డి,అనిల్, తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణాపాయంలో ఉన్న గుర్తు తెలియని కోడెను కాపాడిన గోశాల సిబ్బంది

- రాజన్నాలయంలో "నిజ కోడె" ఏర్పాటు సౌలభ్యం
- ఆలయ అధికారులు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని పార్వతీపురం ధర్మశాల వెనుక ఉన్న విఐపి రోడ్డుపై గుర్తు తెలియని కోడె ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాపాయ స్థితిలో ఉండగా, అటుగా వెళుతున్న రాజన్న ఆలయ గోశాల సిబ్బంది తక్షణమే స్పందించి దానిని రక్షించారు.గోశాల అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ తరుణ్ ఆధ్వర్యంలో వెంటనే ప్రాథమిక చికిత్స అందించి, కోడెను తిరిగి నిలదొక్కుకునేలా చేశారు. ఈ సంఘటన ఆలయ గోశాల సిబ్బంది జంతువుల పట్ల చూపిన సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ భక్తులు స్వామివారికి సమర్పించే కోడెలు ఆరోగ్యంగా ఉండాలని, అవి జెర్సీ జాతికి చెందకూడదని, అంగవైకల్యం లేనివిగా ఉండాలని సూచించారు. పాలు తాగే కోడెలను సమర్పించరాదని స్పష్టం చేశారు.అలాగే, సుదూర ప్రాంతాల నుండి కోడెలను వాహనాలలో తీసుకువచ్చే సమయంలో జంతువులకు గాయాలు కలగకుండా చూసుకోవాలని కోరారు. భక్తుల సౌలభ్యార్థం 'నిజ కోడె' పేరుతో ప్రత్యేకంగా కోడె మొక్కు ఏర్పాట్లు ఆలయంలో చేయడం జరిగిందని, ఈ సేవను వినియోగించుకోవాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం

- అభివృద్ధికి మేము అనుకూలమే... కానీ పారదర్శకత లేకపోతే ప్రజల పక్షాన నిలుస్తాం
- బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి : చల్మెడ లక్ష్మీనరసింహారావు






వేములవాడ,(ప్రశ్న న్యూస్) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వ అధికారులు రహస్యంగా నిర్వహిస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తీవ్రంగా స్పందించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

"అభివృద్ధిని మేమూ స్వాగతిస్తాం. కానీ భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా, ప్రజలతో చర్చించకుండా, ఆలయాన్ని మూసివేస్తామన్న ప్రకటన ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు.అలాగే, అభివృద్ధి వివరాలపై స్పష్టత లేకుండా, డీపీఆర్‌ను కూడా రహస్యంగా ఉంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇంట్లో పెళ్లి చేసుకోవాలన్నా అమ్మాయి అబ్బాయిల అభిప్రాయాలు తీసుకుంటారు. అలాంటిది, వేలాది మంది భక్తుల అభిమానం కలిగిన రాజన్న ఆలయ అభివృద్ధిని ఎలా రహస్యంగా చేస్తారు?" అని నిలదీశారు.

**- రాజన్న ఆలయం మూసివేస్తామని జూన్ 15న ప్రకటించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ..**

"రాజన్న సన్నిధికి వచ్చే భక్తులు, గాజులు అమ్మే మహిళలు, ఆటో డ్రైవర్లు, చిన్నచిన్న వ్యాపారుల జీవనాధారం గుడిపైనే ఆధారపడి ఉంది. వారిని ముందుగానే నొప్పించడం అభివృద్ధి?" ఎలా అవుతుందని ప్రశ్నించారు.

**- ఆలయానికి చెందిన ఫిక్స్ డిపాజిట్లను అభివృద్ధి కోసం వినియోగించాలన్న వార్తలపై ఆవేదన వ్యక్తం చేస్తూలి**

"110 కోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయి. వీటిని తీయడానికి అనుమతులు అవసరం. స్వామివారి ఎఫ్.డీ. లు తీయడం నిబంధనలకు వ్యతిరేకం. ప్రభుత్వం డబ్బులు ఇచ్చిందా? ఎక్కడి నుంచి వస్తాయి? ఇందులో స్పష్టత ఇవ్వాలి" అని అన్నారు.

గతంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో యాదాద్రి ఆలయ అభివృద్ధి తరహాలో ప్రజలతో సంప్రదింపులు జరిపి, నిపుణుల సలహాలతో నిర్మించినట్లు గుర్తుచేశారు. "ఇక్కడ ఎమ్మెల్యే ఒకరు నిర్ణయం తీసుకుంటే సరిపోతుందా? అర్చకులు, ఆగమశాస్త్ర నిపుణుల సూచనలు తీసుకోవాలనే సూచన మా అభిమతం" అన్నారు.ప్రధాన రహదారి విస్తరణపై కూడా అనేక సందేహాలు ఉన్నాయని, ముందు 243 గెజిట్ కాగా ఇప్పుడు 315గా పేర్కొనడంపై స్పష్టత కోరారు. "ప్రజల మనసు గెలుచుకునేలా పాలన సాగాలి. అభివృద్ధి పేరుతో భక్తుల విశ్వాసాన్ని క్షీణింపజేయొద్దు. అవసరమైతే ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నిస్తాం" అని హెచ్చరించారు.ఈ సమావేశంలో పలువురు పార్టీ నేతలు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న సమ్మెకు నోటీసు

- వేములవాడ మున్సిపల్ కమిషనర్,ఎంపీడీఓలకు ఏఐటీయూసీ నోటీసులు అందజేత
- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక,కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలపై మే 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు సంబంధించి వేములవాడలో నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో జరిగింది.వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసును అందజేయగా,మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి పందుల మల్లేశం, గాజుల చంద్రయ్య,దేవన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేములవాడ రూరల్,అర్బన్ ఎంపిడిఓ లకు కూడా సమ్మె నోటీసులను గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ దుండ్రపల్లి రవీందర్‌తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ, "కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి, కార్మికుల సమ్మె హక్కు, కనీస వేతనం, సంఘం ఏర్పాటు చేసే హక్కులను హరించింది. ఈ చట్టాలు బీజేపీ ప్రభుత్వం చేసే చట్టాలు కాదు. బ్రిటిష్ వలస పాలనను ఎదుర్కొంటూ కార్మికులు సాధించిన హక్కులను రద్దు చేసే అధికారం బీజేపీకి లేదు," అని అన్నారు.ఇలాంటి చట్టాల వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఇది పెట్టుబడి రాజ్యంగా మారే సంకేతమని వ్యాఖ్యానించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఐక్యంగా మే 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పలు సమస్యలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ కార్యవర్గం

- సానుకూలంగా స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గం గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు, ఫస్ట్ అడిషనల్ కోర్టు, కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టుకు బదిలీ చేయుట, కోర్టు బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం, తదితర అంశాలపై వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిని మాధవి, జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి రాధికా జశ్వాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, లైబ్రరీ సెక్రెటరీ పంపరి శంకరయ్య, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, తమ్మిరి అన్నపూర్ణ పాల్గొన్నారు.

# ఫాజుల్‌నగర్‌లో బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో

- రైతులకు న్యాయం చేయాలని డిమాండ్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్‌నగర్ గ్రామంలో బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు చిందం కుమార్ మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు కేంద్రాలు ఇప్పటికీ సరిగా తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు."కొనుగోలు కేంద్రాల్లో లారీలను పంపించకపోవడం వల్ల వడ్లు నిల్వలు ఉండిపోయాయి. ఇప్పటివరకు కేవలం 20 మంది రైతుల నుంచే వడ్లు కొనుగోలు చేశారు. అయినా ఇంకా 150 మంది రైతులు వరుసలో ఉన్నారు," అని తెలిపారు. వడగళ్ల వర్షాలు పడే ప్రమాదం ఉన్నందున వడ్లను వేగంగా కొనుగోలు చేయాలని, లేకపోతే రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు మరిచిపోయిందని, రైతులను కన్నీరు పెట్టించేస్తోందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు అధికారులు స్పందించి వెంటనే లారీలను పంపించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో పోగుల రాకేష్, పెద్దకూర్మ మల్లేశం, కొండవేణీ మోహన్, మునిందర్ రెడ్డి, ఎగుర్ల రాజు,అంజయ్య, ఓదలు సాయిలు, తదితర రైతులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్మెడ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు చేప్యాల గణేష్ కు ఇటీవల వివాహమైన నేపథ్యంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నూతన దంపతులను ఆశీర్వదించారు. వారి వెంట సెస్ డైరెక్టర్ గంగారాం, గ్రామశాఖ అధ్యక్షులు కమలాకర్ తదితరులు ఉన్నారు.

- పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో చల్మెడ



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,దర్శించుకున్నారు.వారి వెంట ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిలుక పెంటయ్య, ఏనుగుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు జమున, లక్ష్మణ్ రావు, నాయకులు పరుశరాములు, రమేష్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు జలంధర్, ఆనంద్, కమలాకర్, రవి గ్రామ యువకులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న : గొట్టిపాటి లక్ష్మి



దర్శి (ప్రశ్న న్యూస్) పట్టణం లోశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం సందర్భంగా దొనకొండ మండలం, ఆరవల్లిపాడు గ్రామం లో బ్రహ్మంగారి దేవస్థానం లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గొట్టిపాటి లక్ష్మి అనంతరం టీడీపి నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభల పై కోలాట ప్రదర్శన కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ . వారితో పాటు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు , దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు , దర్శి నగరపంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య , దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, టిడిపి నాయకులు వీరపనేని వెంకన్న చౌదరి తదితర నాయకులు ఉన్నారు.ఈ సందర్భంగా డా . లక్ష్మీ మాట్లాడుతూతెలుగుదేశానికి అండదండగా ఉన్న ఆరవల్లిపాడు గ్రామ ప్రజల అభిమానాన్ని మర్చిపోను. మీ కుటుంబ బిడ్డగా, మీ ఆడబిడ్డగా, మీ తోబుట్టువుగా నన్ను ముందుండి నడిపిస్తు. నాకు బలాన్ని చేకూర్చారు. మీ ఆదరాభిమానాన్ని నేను మర్చిపోను నీకు నేను ఎప్పుడూ అండగా ఉంటాను. అని అన్నారు. దొనకొండను అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు కట్టుబడి పని చేస్తాను. వలసలను నివారిస్తాను. ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తాను. అందులో భాగంగానే సోలార్ పార్కు ఈ ప్రాంతానికి తేగలిగాం అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతో పాలన సాగిస్తున్నారు అని అన్నారు. అదే స్పూర్తి తో నేను నిరంతరం కష్టపడుతున్నాను. మీ అందరి ఆదరాభిమానాలతో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తానని మాట ఇస్తున్నాను అని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.కార్యకర్తల బలమే నా బలగం కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానుఅని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆరవల్లిపాడు గ్రామం లోని టిడిపి నాయకులు, దొనకొండ మండలం లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గం లోని టిడిపి నాయకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## జిల్లాలోస్వయం సహాయక సంఘాలకు శిక్షణ ఇచ్చిన ప్రాజాక్ట్ డైరెక్టర్ : ఝాన్సీ రాణి




కోటప్పకొండ ( ప్రశ్న న్యూస్)జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఝాన్సీరాణి ఆధ్వర్యంలో కోటప్పకొండ లోని టి టి డి సి సమావేశ మందిరంలో జిల్లా లోని అందరూ ఏ పి ఎం లకు,సి సి లకు యాన్యువల్ క్రెడిట్ లైవ్లీ హుడ్ ప్లాన్ ఎ సి ల్ పి 2025–26 కి సంబంధించి జిల్లాలో 36500 స్వయం సహాయక సంఘాలకు సభ్యుల అవసరాలకు అనుగుణంగా వారి జీవన ప్రమాణాలు పెంపొందించుట కొరకు సిబ్బందికి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీరాణి శిక్షణ ఇచ్చారు.తదుపరి సిబ్బంది అందరూ కలిసి మీ మండల స్థాయిలో గ్రామ సమాఖ్య అధ్యక్షులకు,గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లకు శిక్షణ ఇచ్చి వారి అవసరాలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీవనోపాధులు పెంచుకొనుటకు,వారికి ఎంత వరకు రుణం కావాలో క్రెడిట్ ప్లాన్ తయారు చేసుకొని బ్యాంకు లింకేజ్,స్త్రీ నిది,ఉన్నతి స్వంత నిధులు( పొదుపు) నుండి జీవనోపాధులు పెంచుకొనుటకు ఈ ప్రణాళిక దోహదపడుతుందని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ జిల్లా అధికారి రమణా రెడ్డి మాట్లాడుతూ డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లు తయారు చేయుటకు డి ఆర్ పి లను ఉపయోగించుకొని లక్ష్యాలను చేరుకునేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం లు,స్త్రీ నిది ఏ జి ఎం ,జిల్లా యాంకర్ పర్సన్ లు, ఏ పి ఎం లు,సి సి లు పాల్గొన్నారు

## సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ: కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**2136 మంది అభ్యర్థుల కోసం 7 పరీక్ష కేంద్రాలు సిద్ధం**

**టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) జిల్లాలో మే 13న సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల నిమిత్తం మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు జరిగే టీజీ పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాస్తున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సిసి టివి కేమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని అన్నారు.పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు అవసరమైన రూట్ లలో బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ చంద్రయ్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి, జిల్లా వైద్యాధికారి డా.రజిత, సెస్, ఆర్.టి.సి, విద్యా, మున్సిపల్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం పుట్టినరోజు, ఫాలోవర్స్ వేడుకలు.





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) పోన్నం ప్రభాకర్ గౌడ్ ఓయూ విద్యార్థి,న్యాయవాది, తెలంగాణ ఉద్యమకారుడుగా తనదైనశైలిలో ఉద్యమంలో పాల్గొని ప్రజల మనస్సును గెలిచిన వ్యక్తి.కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి, పార్టీలో కీలక పదవులు చేపట్టి రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తున్నారు.రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, అభిమానులు.హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పోన్నం జన్మదిన సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్ నేతృత్వంలో పుట్టినరోజు సందర్భంగా మంత్రి పేషీలో కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు కమిటీ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు.అలాగే వైస్ చైర్మన్ దేవేందర్ పోన్నంకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి ఆలింగనం చేసుకున్నారు. అలాగే మార్కెట్ సెక్రటరీ ఎం వేంకన్న తో పాటు కమిటీ సభ్యులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోయిన్ పల్లి ఏఎంసీ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు మంత్రితో మాట్లాడుతూ మార్కెట్ ని ఒక్కసారి సందర్శించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే మార్కెట్లో చోటుచేసుకుంటున్న మౌళిక సమస్యల పై ఆయన దృష్టికి తీసుకెళ్లారు.సానుకూలంగా స్పందించిన మంత్రి వస్తానన్నారు. మూడు నెలల క్రితం కమీషన్ దారుల సమావేశంలో వైస్ చైర్మన్ దేవేందర్ మాట్లాడుతూ "6" నెలల్లో మార్కెట్ ని అభివృద్ధి చేస్తాం లేకపోతే పదువులకు రాజినామా చేసేస్తాం అన్న విషయం అందరికి తెలిసిందే! అందుకే పనిలో పనిగా మంత్రిని మార్కెట్ కి సాదరంగా ఆహ్వానించి స్థానిక సమస్యలు తొలగించి మార్కెట్లో మాట నిలబెట్టుకోవాలని కమిటీ ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఏదేమైనా భవిష్యత్తులో పోన్నం రాకతో నైనా ఏండ్ల తరపడి తిష్టవేసిన మౌళిక సమస్యలకు చరమగీతం పాడుతే చాలు అనుకుంటున్నారు మార్కెట్ వర్గాలు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ ఉన్నత శ్రేణి గ్రేడ్ వన్ అధికారి ఎం వేంకన్న, సభ్యులు డిసి ప్రభాకర్, దుర్గేష్ గౌడ్, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో కమిటీ: పాకిస్థాన్ దొంగ దెబ్బకు, భారత దేశం దోర దెబ్బతో గట్టి సమాధానం చెప్పింది.సింధూర్ ఆప్రెషన్ తోఊహించని మారణహోమం ఉగ్రవాదుల గుడారాలు పై సృష్టించిన ఆర్మీ,నేవీ,వాయు దళితులకు మా ప్రత్యేక అభినందనలు అని ర్యాలీలో పాకిస్థాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, ఈ ర్యాలీలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు తో పాటు వైస్ చైర్మన్ దేవేందర్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి బాధితులకు ఒక ఆర్థిక భరోసా

**- రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తోంది**

**- రైతుల పేరుతో రాజకీయాలు మానుకోవాలి**

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**- ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి సహాయ నిధి భాదితులకు ఒక ఆర్థిక భరోసా అని,ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని,రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 19.99 లక్షల విలువ గల 53 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు.అనంతరం బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా కేకే కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్య శ్రీ ని రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని,మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు రూ.20 కోట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.గత ప్రభుత్వంలో అసలు గత ప్రభుత్వంలో ఎల్వోసి అంటేనే తెలియదని, ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఉపయోగపడేల అనేక మందికి ఎల్వోసి లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్య పరంగా పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, వేములవాడ నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా నూతనంగా రుద్ర%శీ%గి మండల కేంద్రంలో రూ.1.43 కోట్లతో, ఫాజుల్ నగర్ లో 1.43 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

**- రైతులు ఎలాంటి అపోహలూ పెట్టుకోవద్దు**

**వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నడుస్తుందన్నారు..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో మంత్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. వర్షం పడి తడిసిన ధాన్యాన్ని కూడా తప్పకుండా కొనుగోలు చేస్తన్నమన్నారు.కొందరు కావాలని రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తున్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకుంటే ఇంటర్ మిడిట్ గోదాంలలో ధాన్యాన్ని నిలువ చేశామన్నారు.వారం పది రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తీ చేస్తామన్నారు. ప్రతి రోజూ అధికారులతో ,రైతులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూస్తున్నామని ,రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. బిఆర్ఎస్ హయాంలో 2021–22 లో 6 మే వరకు 1215 మెట్రిక్ టన్నుల, 2022–23 లో మే 6 వరకు 32915 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే,ప్రజా ప్రభుత్వంలో 2023–24 6 మే వరకు 91560 మెట్రిక్ టన్నుల ధాన్యం, 2024 ఇప్పటి మే 6 వరకు 112405 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు..రైతులు తేడాను గమనించాలి.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని,రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులను రాజుగా చేయాలని ముందుకు పోతున్నామన్నారు.కొన్ని విషయాల పై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పద్ధతి ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి చేస్తున్నామ న్నారు.మీరూ అందించే సూచనల సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతున్నమన్నారు.త్వరలోనే రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు.

## అసంక్రమిత వ్యాధుల పై రీ ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యంలో ఎన్సిడి స్టేట్ కోఆర్డిటర్ డాక్టర్ సత్యేంద్రనాథ్ ఎన్ సి డి అసంక్రమిత వ్యాధుల పై రీ ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం ను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, ఎన్సిడి స్టాఫ్ నర్స్ లకు నిర్వహించ నైనది. ఈ కార్యక్రమంలో వ్యాధులను సకాలంలో గుర్తించడం ద్వారా ఎన్నో రకాల ఇబ్బందులను నివారించవచ్చునని, గుండెపోటు, రక్త పోటు, మధుమేహము, క్యాన్సర్లు ఊపిరితిత్తుల క్యాన్సరు, నోటి క్యాన్సరు, గర్భాశ ముఖ క్యాన్సర్, రొమ్ము క్యాన్సరు లాంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించినట్లయితే విలువైన ప్రాణాలను రక్షించ వచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులకు రక్త పరీక్షలను, క్యాన్సర్ పరీక్షలను నిర్వహించడం ద్వారా అవసరమైన వారికి చికిత్సలు అందించవచ్చు, ఈ కార్యక్రమంలో లక్ష్యాలు సకాలంలో సాధించవచ్చునని ఈ సందర్భంగా సూచించినారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, డాక్టరు రామకృష్ణ పి ఓ ఎన్ సి డి, సంపత్ కుమార్ డి ఐ ఓ, డాక్టర్ అనిత, డాక్టర్ నహిమ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు, కురుమ సంఘం జిల్లాధ్యక్షులు ఏనుగుల కనుకయ్య, బోయినిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సంబ లక్ష్మీరాజం,సీనియర్ జర్నలిస్టు నల్లగొండ వేణు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి,పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధి కి పాటుపడడంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులు సమ్మర్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలి




సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) వేసవి సెలవుల్లో విద్యార్థులను నైపుణ్యాలను మరింత పదును పెట్టేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. సెలవులను సద్వినియోగం చేసుకుంటూ వారిలోని సామర్థ్యాలను వెలికి తీసి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివే విద్యార్థులకు వేసవి శిబిరాల నిర్వహణకు సమగ్ర శిక్ష అధికారులు కార్యచరణ రూపొందించారు. జిల్లాలోని 13 కేజీబీవీలో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈనెల 8 వ తేదీ నుంచి 22 వరకు వేసవి శిబిరం వేములవాడ రూరల్ మర్రిపల్లి కేజీబీవీ లో ఏర్పాటు చేయటం జరిగింది.ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు కార్యక్రమాలు ఉంటాయి ప్రస్తుతం 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిబిరంలో రెండు విభాగాల్లో శిక్షణ ఉండనుంది మొదటి విభాగమైన ఫైన్ ఆర్ట్స్ లో సంగీతం నృత్యం చిత్రలేఖనం కంప్యూటర్స్ స్కిల్ బేసిక్ కోడింగ్ ఉంటుంది రెండో విభాగమైన అకాడమిక్ ఎన్రిచ్మెంట్ లో స్పీడ్ మ్యాచ్ యోగా స్పోకెన్ ఇంగ్లీష్ వివిధ రకాల ఆటలు నేర్పిస్తారు. ఈ శిబిరాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఈ ఓ మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిబిరం యొక్క ప్రత్యేకతను గురించి వివరించడం జరిగింది. వేసవి సెలవుల్లో విజ్ఞానం తో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్యం శేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్ ల ద్వారా లభిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. సమకూర్చినట్టు ఈ కార్యక్రమం ద్వారా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారి బి .పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## "ఆపరేషన్ సింధూర్" కు జర్నలిస్టుల సంఘీభావం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) పహాల్గం ఘటన తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం మద్దతు తెలిపింది. ఈ సందర్బంగా వేములవాడలోని తెలంగాణా చౌక్ వద్ద నియోజకవర్గం అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ "జై భారత్"అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్బంగా అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ పాక్ ఉగ్రవాదులకు ప్రతి దాడిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆపరేషన్ సింధూర్ ప్రతి దాడి చేయడం హర్షనీయమని అన్నారు. ఇక ముందు ఉగ్ర దాడులు జరగకుండా భారత ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకరి నరేందర్, కవ్వల సురేందర్, తోట శేఖర్, బొడ్ల భరత్, షాహిద్ పాషా, సదానందం, వెంకటమల్లు,ప్రసాద్,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్ సంతోష్.



గద్వాల్ (ప్రశ్న న్యూస్) లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ సంతోష్ తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ సివిల్, డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/– లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/– లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/– చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081489: 732634404: 9441947339 లకు సంప్రదించాలని సూచించారు.

## తల్లీ ,తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది.



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని ( ప్రశ్న న్యూస్) పిల్లలు ఏదైనా సమస్య ఉంటే 1098 కు ఫోన్ చేయాలి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి, తండ్రి లేని పిల్లలు వారి సంరక్షకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ . తల్లీ తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రినీ కోల్పోయిన పిల్లలు వారి సం రక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పిల్లలు తమ చదువుల్లో ముందుండాలని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ప్రతి నిత్యం ఐ. సి. పి.ఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు.పిల్లలందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098 కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు, రజిత, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సేవలను ప్రజలకు అందించే క్రమంలో జవాబుదారీతనం ఉండాలి

**- జాయింట్ కలెక్టర్ కార్తీక్**



నెల్లూరు (ప్రశ్న న్యూస్ ) పట్టణంలోని తిక్కన ప్రాంగణంలో రీ సర్వే, డిజిటలైజేషన్, నోషనల్ ఖాతాలు, నీటి తీరువా పన్ను వసూలు, సిటిజన్ సర్వీసెస్ తదితర రెవిన్యూ సంబంధిత విషయాలపై నెల్లూరు డివిజన్ తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రీసర్వే ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా రెవిన్యూ రికార్డులన్నింటినీ డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ సజావుగా జరిగేలా ముందుగా రెవిన్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రికార్డుల జాబితా తయారు చేయాలన్నారు. నోషనల్ ఖాతాలను సాధారణ ఖాతాలుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల వద్ద నుండి నీటి తీరువా పన్నును వసూలు చేయాలని, పన్ను చెల్లించకపోతే ఆయకట్టు విస్తీర్ణ కొలతల్లో తేడాలు వచ్చే అవకాశం ఉందని రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వం అందించే వివిధ రకాల పౌర సేవలకు సంబంధించి ఆయా లబ్ధిదారులకు నేరుగా ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నారన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఉదయభాస్కరరావు, ఆర్డిఓ అనూష, సర్వే ఎడి నాగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ(ప్రశ్న న్యూస్)పట్టణం శ్రీకరం కళ్యాణ మండపం నందు మందడపు నరసింహారావు కుమారుడి వివాహ వేడుకకు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమినేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు భూమిపూజ చేసిన: మంత్రి లోకేష్

### ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం బాటలు:మంత్రి లోకేష్.

### మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది




తిరుపతి( ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది.

రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. ?5,000 కోట్లకు పైగా పెట్టుబడితో %వా+% ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ధాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది అని అన్నారు. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది అని తెలిపారు. సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జి ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, ఎల్జి , దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ నేను హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను అని అన్నారు.

**మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం!**

ఎల్జి ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన – సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదు ఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఎల్జి ముఖ్య విక్రేతలు అదనంగా ?839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690 కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. ఎల్జి సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్ జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వృద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలా నిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుంది.

## శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న: విప్ తంగిరాల సౌమ్య

**ధర్మ సంస్థాపనార్థం శ్రీ మహావిష్ణువు దశావతారాలలో ఎనిమిదవది శ్రీకృష్ణ అవతారం, మనకు మార్గదర్శి శ్రీకృష్ణ పరమాత్ముడు.**

**మంచిని కాపాడటానికి, చెడును అంతమొందించటానికి శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారు. .**



చందర్లపాడు ( ప్రశ్న న్యూస్ ) పాత బెల్లంకొండ వారి పాలెం గ్రామం నందు శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమినేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ. దైవమై రక్షిస్తూ, గురువులా నేర్పిస్తూ, స్నేహితుడై వెన్నంటి నిలుస్తున్న నందగోపాలుని ఆశీస్సులతో ప్రజలంతా ఆనందమయ జీవితం గడపాలని ఆ శ్రీకృష్ణ భగవానుడు మీ కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలి. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమే. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు.కృపా, కటాక్షం రాష్ట్రంపై సదా ఉండాలని వేడుకుంటున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కృష్ణకుమారి కూటమి నేతలు భక్తులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ కు ముందే సాగునీటి కాలువలు క్లీన్ చేయాలి

**వర్షాలు రాకముందే జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలి**



పార్వతీపురం(ప్రశ్న న్యూస్) ఖరీఫ్ కి ముందే సాగునీటి కాలువలు క్లీన్ చేయాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మండలం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ తదితరులు పార్వతీపురం పట్టణ సమీపంలోని కొత్తవలస– గోపాలపురం గ్రామాల మధ్య ఉన్న జంఝావతి కాలువను పరిశీలించారు. కాలువ మొత్తం పూడికలతో నిండిపోయి, పిచ్చి మొక్కలు, తుప్పలు, డొంకలు, గుర్రపు డెక్కలు తదితర వాటితో కాలు కనిపించే పరిస్థితి లేకపోవటం చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. పరిస్థితి చూస్తే గత కొన్ని ఏళ్లుగా కాలువ క్లీన్ చేసే పరిస్థితి లేనట్లుందన్నారు. పూర్తిగా జంగిల్ తో నిండిపోయిన కాలువలో నీరు ఎలా ప్రవహిస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికే కాలువను క్లీన్ చేసే పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, సంబంధిత శాఖ చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ప్రతి ఏటా రైతులు కాలు నీరు పొలాలకు అందటం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. చివారు పొలాలకు నీరు అందుకు పోవటానికి కాలువల్లో పూడిక తీత పనులు, జంగిల్ క్లియరెన్స్ చేపట్టక పోవటమే అన్నారు. ఈ నెలాఖరుకు నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందన్నారు. వర్షాలు ప్రారంభమైతే కాలువల్లో పూడిక తీత పనులు ఏ విధంగా చేపడతారన్నారు. జంఝావతి కాలువతోపాటు తోటపల్లి కుడి, ఎడమ బ్రిటిష్ కట్టడాలు కాలువలు, వెంగళరాయ కాలువలు సీతానగరం మండలంలో పెదంకలాం అక్విడేట్ కాలువలు, రావాడ గెడ్డ కాలువలు తదితర కాలువల్లో పూడుకు తీత పనులు, జంగిల్ క్లియరెన్స్ పనులు, కాలువల్లో గండ్లు పూడ్చే పనులు, షట్టర్లు ఏర్పాటు, మరమ్మత్తులు చేపట్టే పనులు తక్షణమే చేపట్టాలన్నారు. వేసవిలోనే నైరుతి రుతుపవనాలు రాకముందే అవసరమైన పనులు చేపట్టి సాగునీటి కాలువల్లో నీరు ఎటువంటి అడ్డంకులు లేకుండా జోరుగా ప్రవహించి ఆఖరి పొలానికి కూడా నీరు అందేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్లో ప్రతిభ కనబర్చిన ఎఎస్ఐ త్రినాధరావు: ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం ( ప్రశ్న న్యూస్) ఇటీవల కేరళ రాష్ట్రం ఎర్నాకుళంలో నిర్వహించిన జాతీయస్థాయి డెడ్ లిఫ్ట్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలు ఇటీవల కేరళ రాష్ట్రం ఎర్నాకుళంలో నిర్వహించిన జాతీయస్థాయి డెడ్ లిఫ్ట్ బెంచ్ ప్రెస్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో పాల్గొని నాలుగు బంగారు పతకాలు, నాలుగు సిల్వర్ పతకాలు సాధించిన విజయ నగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్ లో ఎఎస్ఐగా పని చేస్తున్న ఆలి త్రినాధరావును ఉద్యోగ విరమణ చేసిన ఆర్మ్డ్ రిజర్వు హెచ్సీ మజ్జి శంకరరావులను ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు కార్యాలయంలో అభినందించారు. జాతీయస్థాయిలో బంగారు, సిల్వరు పతకాలు సాధించిన ఎఎస్ఐ ఆల్తి త్రినాధరావు, రిటైర్డ్ ఏ ఆర్ సి హెచ్ మజ్జి శంకరరావులు ఎస్పీ వకుల్ జిందల్, పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా, జిల్లా ఎస్పీ ఇరువురిక్రీడా ప్రతిభను ప్రశంసించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – పవర్ లిఫ్టింగులో 93కిలోలు 60౦విభాగంలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని, నాలుగు బంగారు పతకాలు సాధించిన ఎఎస్ఐ ఆల్తి త్రినాధరావు మరియు 74 కిలోలు 70౦ విభాగంలో పాల్గొని నాలుగు సిల్వర్ పతకాలు సాధించిన మజ్జి శంకర్రావులు మిగిలిన పోలీసు ఉద్యోగులకు ఫిట్నెస్ మేనేజ్మెంట్లో ఆదర్శంగా నిలిచారన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో భూటాన్లో నిర్వహించే అంతర్జాతీయ పోటీల్లో కూడా పాల్గొని, మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.ఇటీవల కేరళ రాష్ట్రం ఎర్నాకుళంలో పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ ఫెడరేషను ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగు %ఽ% పవర్ లిఫ్టింగు ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున ఎఎస్ఐత్రినాధరావు పాల్గొని బెంచ్, డెడ్ లిఫ్ట్ స్క్వాట్ విభాగాల్లో ప్రతిభ కనబర్చి, జాతీయ స్థాయిలో నాలుగు బంగారుపతకాలు సాధించారన్నారు. అదే విధంగా జిల్లా పోలీసుశాఖ ఆర్మ్ డ్ రిజర్వు విభాగంలో ఏ ఆర్ సి హెచ్ గా పని చేసి,ఉద్యోగ విరమణ చేసిన మజ్జి శంకర్రావు కూడా ఈ పోటీల్లో 74 కిలోలు 70౦ విభాగంలో పాల్గొని, బెంచ్, డెడ్ లిఫ్ట్ మరియు స్క్వాట్ విభాగాల్లో ప్రతిభ కనబర్చి నాలుగు సిల్వర్ మెడల్సు ను సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో విజయనగరం 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు అండాల్సిన పరిహారాలు అందించటానికి ప్రత్యేక చర్యలు

**- మేయర్ కోవెలమూడి రవీంద్ర**



గుంటూరు (ప్రశ్న న్యూస్ )కార్మికుల కుటుంబాలకు గుంటూరు నగర పాలక సంస్థ అండగా ఉంటుందని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందిచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర , కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల మరణించిన ప్రజారోగ్య విభాగ ఔట్సోర్సింగ్ కార్మికులు గోర్రుముచ్చు కొండమ్మ చనిపోగా ఆమె కుటుంబ సభ్యులు గోర్రుముచ్చు శ్రీనుకి ఎక్స్ గ్రేషియా రూ.5 లక్షలు కోనా రమాదేవి చనిపోగా వారి కుటుంబ సభ్యులు నూకరాజుకు ఎక్స్ గ్రేషియాకి రూ.2 లక్షల చెక్ ను కౌన్సిల్ సమావేశ మందిరంలో అందించారు. ఈ సందర్భంగా మేయర్ , కమిషనర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందన్నారు. ఇటీవల ప్రజారోగ్య విభాగంలో అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న గోర్రుముచ్చు కొండమ్మ ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబ సభ్యులకు 5 లక్షలు, రమాదేవి అనారోగ్య కారణాలతో మరణించగా, వారి కుటుంబ సభ్యులకు రు.2 లక్షల చెక్ ని అందించామని తెలిపారు. మట్టి ఖర్చులు రూ.15వేలను ఇప్పటికే ఇచ్చామని తెలిపారు. కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ నుండి అందాల్సిన పరిహారాలు, పి.ఎఫ్. కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబందిత విభాగాధిపతులను, సూపరిండెంట్లను ఆదేశించామని తెలిపారు.

# శోభిత ప్రెగ్నెన్సీపై నెట్టింట జోరుగా ప్రచారాలు..

## - క్లారిటీ ఇచ్చిన ముద్దుగుమ్మ

ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఇక వారు పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు నెట్టింట తెగ ప్రచారాలు సాగుతున్నాయి. శోభితా ధూళిపాళ్ల, లావణ్య త్రిపాఠిలు ప్రగ్నెంట్ అంటూ కొన్ని వార్తలు రాగా, ఆ వార్తలని నిజం చేసింది లావణ్య త్రిపాఠి. సోషల్ మీడియా ద్వారా వారు త్వరలో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు తెలియజేశారు. ఇక శోభిత కూడా ప్రగ్నెంట్ అంటూ ప్రచారాలు సాగుతున్న సమయంలో శోభిత క్లారిటీ ఇచ్చింది. ఇటీవల ముంబైలో జరిగిన -2025 సమ్మెట్లో శోభిత ధూళిపాల వదులుగా ఉండే చీర కట్టుకొని కనిపించడంతో ప్రగ్నెన్సీ రూమర్స్ ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో శోభిత ప్రగ్నెన్సీపై ఆమె టీమ్ స్పందించింది. 'గుడ్ న్యూస్ ' ఒట్టి పుకారు మాత్రమే. శోభిత పర్సనల్ లైఫ్ గురించి వినిపిపస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదంటూ ఆమె టీమ్ తెలియజేసింది. ప్రస్తుతం శోభిత తన వైవాహిక జీవితం ఆస్వాదిస్తుంది, మాతృత్వంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలియజేసింది. దీంతో గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలకు ఫుల్ స్టాప్ పడింది. ఇక అక్కినేని వారసులు రావడానికి ఇంకాస్త టైమ్ పట్టనుందని అర్థమవుతుంది. గతేడాది డిసెంబర్ లో నాగ చైతన్య, శోభితల వివాహం జరిగింది. పెళ్లి తర్వాత శోభిత సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియా ద్వారా మాత్రం తెగ సందడి చేస్తుంది. పెళ్లి తర్వాత కూడా శోభిత గ్లామర్ లుక్స్ షేర్ చేస్తూనే ఉంది. ఒక్కోసారి కేక పెట్టించే అందాలు చూపిస్తూ మైమరిపింపజేస్తుంది. ఇక నాగ చైతన్య విషయానికి వస్తే.. శోభితని వివాహం చేసుకున్న తర్వాత ఆయన కెరీర్‌లో తండేల్ రూపంలో పెద్ద హిట్ దక్కింది. శోభిత వచ్చిన వేళా విశేషం అని ఇక నుండి చైతూకి అంతా మంచే జరుగుతుందని కొందరు నెటిజన్స్ కామెంట్ చేశారు. ఇక నాగ చైతన్య ప్రస్తుతం విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ మైథాలాజికల్ థ్రిల్లర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉండనున్నట్టు అర్థమవుతుంది.



# 'మహాభారత్'లో శ్రీకృష్ణుడి రోల్ చేయాలని ఉంది : ఆమిర్ ఖాన్



బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'మహాభారత్' గురించి తాజాగా మాట్లాడారు. మహాభారత్ తనకు శ్రీకృష్ణుడి పాత్రలో నటించాలని ఉందని మనసులోని మాటను చెప్పుకోచ్చాడు. ఈ ఇతిహాసాన్ని భిన్నమైన రీతిలో, భారీ స్థాయిలో తెరకెక్కించాలని ఆమిర్ ఎప్పటినుంచో కలలు కంటున్న విషయం తెలిసిందే. తాజాగా జరిగిన ఇండియాఏ2047 సమ్మిట్‌లో అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. మహాభారత్ డ్రీమ్ ప్రాజెక్ట్ గురించి స్పందించాడు. 'మహాభారత్' తన జీవితకాలపు స్వప్నమని, అయితే అది చాలా కష్టమైన ప్రాజెక్ట్ అని అన్నారు. "మహాభారత్ మిమ్మల్ని ఎప్పటికీ నిరాశపరచదు, కానీ మీరు మహాభారత్‌ను నిరాశపరచవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సినిమాలో తాను ఏ పాత్ర పోషించాలని అనుకుంటున్నారని అడిగిన ప్రశ్నకు అమీర్ ఖాన్ సమాధానమిస్తూ, "నిజానికి, కృష్ణుడు పాత్ర నన్ను బాగా ఆకర్షిస్తుంది. ఆయనంటే నాకు చాలా స్ఫూర్తి. కాబట్టి ఆ పాత్రను పోషించాలని ఉంది" అని అన్నారు. 'మహాభారత్'ను ఒక భారీ ఫ్రాంచైజీగా రూపొందించాలని, అన్ని భాగాలు ఒకేసారి చిత్రీకరించబడతాయని, వివిధ దర్శకులు ఒక్కో భాగానికి దర్శకత్వం వహిస్తారని ఇదివరకే అమీర్ ఖాన్ తెలిపారు. మొదట్లో నిర్మాతగా మాత్రమే ఉండాలని భావించిన ఆయన, ఇప్పుడు కృష్ణుడి పాత్రపై తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమీర్ ఖాన్ తన తదుపరి చిత్రం 'సితారే జమీన్ పర్' విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న విడుదల కానుంది. ఆ తర్వాత ఆయన 'మహాభారత్' ప్రాజెక్ట్‌పై దృష్టి సారించే అవకాశం ఉంది. కృష్ణుడి పాత్రలో అమీర్ ఖాన్‌ను చూడటానికి అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

# వీరమల్లు పరాక్రమం చూపించేది జూన్‌లోనా..

## - కొత్త రిలీజ్ డేట్‌పై ఆసక్తికర చర్చ



రాజకీయాలలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. ఆయన ఎప్పుడో కమిటైన హరిహర వీరమల్లు చిత్రం పూర్తి చేసి త్వరగా ప్రేక్షకుల ముందుకు తేవాలని అనుకున్నా కూడా అది కుదరడం లేదు. రిలీజ్ డేట్ చెప్పడం%ా%సడెన్ గా వాయిదా వేయడం గత ఏడాదిగా చూస్తూనే ఉన్నాం. దాదాపు 12 సార్లు మూవీ రిలీజ్ వాయిదా పడింది. చివరిగా మే 9న రిలీజ్ అంటూ మరో తేదీ ప్రకటించారు. కానీ పవన్ అప్పటికి పూర్తి చేయాల్సిన పార్ట్ మిగిలిపోవడంతో చిత్రం తిరిగి వాయిదా పడింది. అయితే ఇటీవల చిత్రానికి సంబంధించి ఓ అప్‌డేట్ ఇచ్చారు. మూవీ షూటింగ్ పూర్తైందని తెలిపారు. దీంతో అందరు మూవీ జూన్‌లో వస్తుందేమో అని అనుకుంటున్నారు. తాజాగా హరిహర వీరమల్లు రిలీజ్ డేట్‌కి సంబంధించిన ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఈ మూవీ జూన్ 12 రిలీజ్ కానున్నట్లు టికెట్స్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో తెలిపింది. దీనికి సంబంధించి ఓ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇదే రిలీజ్ డేట్ అంటూ పవన్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ కూడా ఫిక్స్ చేసేస్తున్నారు. మరి ఇది నిజమా? అబద్ధామా? అన్నది తేల్చాల్సింది మేకర్స్. వాళ్లు అధికారికంగా ఇంకా ఎలాంటి రిలీజ్ డేట్ ప్రకటించలేదు. మరి ఈ తేదీ విషయంలో మేకర్స్ ఆలోచన చేస్తున్నట్లుగా లీక్ రావడంతో బుక్ మై షో ఇలా ప్రకటించి ఉంటుందా అనే దానిపై క్లారిటీ రావలసి ఉంది. అయితే ప్రస్తుతం సినిమాకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. చిత్రీకరణ పూర్తయినంత వరకూ సీజీ పూర్తయింది. బ్లాక్ బస్టర్ సాంగ్స్, అదిరిపోయే ట్రైలర్ త్వరలోనే విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చిత్రానికి సంబంధించి విడుదలైన లుక్స్, సింగిల్స్ ఆకట్టుకుంటున్నాయి.పవన్ సరసన నిధి అగర్వాల్ జంటగా నటిస్తుండగా.. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# రాజమౌళి సినిమా తర్వాత?



ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో నటిస్తున్నారు అగ్ర హీరో మహేష్‌బాబు. రెండు షెడ్యూల్స్ పూర్తి చేసిన చిత్రబృందం ఇటీవలే కొంచెం బ్రేక్ తీసుకుంది. జూన్‌లో మరో షెడ్యూల్‌ను మొదలుపెడతారని సమాచారం. ఇదిలావుండగా రాజమౌళి సినిమా అనంతరం మహేష్‌బాబు ప్రాజెక్ట్ ఏమిటి? ఏ దర్శకుడికి ఛాన్స్ ఇవ్వబోతున్నారు? అనే విషయాలు ఆసక్తికరంగా మారాయి. తాజా సమాచారం ప్రకారం 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మహేష్‌బాబు సినిమా చేస్తారని సమాచారం. మహేష్‌బాబు 'వన్' సినిమాకు బుచ్చిబాబు సహాయ దర్శకుడిగా పనిచేశారు. అప్పటి నుంచే ఇద్దరికి సాన్నిహిత్యం ఉంది. 'ఉప్పెన' రిలీజ్ తర్వాత బుచ్చిబాబు వర్క్‌ని బాగా నచ్చడంతో 'మంచి కథ సిద్ధం చేసుకో. సినిమా చేద్దాం' అని మాటిచ్చారట మహేష్‌బాబు. ప్రస్తుతం రామ్‌చరణ్‌తో 'పెద్ది' చిత్రాన్ని చేస్తున్నాడు బుచ్చిబాబు. ఇది పూర్తయిన వెంటనే మహేష్‌బాబుతో సినిమా చేసే అవకాశం ఉందంటున్నారు. రాజమౌళి-మహేష్‌బాబు సినిమా పూర్తవడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందని, ఆలోగా బుచ్చిబాబు స్క్రిప్ట్‌తో సిద్ధంగా ఉంటారని ఫిల్మ్‌నగర్ టాక్. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రం వచ్చే ఏడాది మార్చిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఓటీటీలోకి వచ్చేస్తున్న తమన్నా కొత్త చిత్రం..




తమన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ మూవీ 'ఓదెల 2' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఏప్రిల్‌లో బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ చిత్రం ఓటీటీ వేదిక 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో గురువారం నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉండనుంది. 'ఓదెల రైల్వే స్టేషన్'కు సీక్వెల్‌గా దర్శకుడు అశోక్ తేజ ఈ మూవీని తెరకెక్కించారు. సంపత్ నంది ఈ చిత్రానికి కథ అందించారు. ఓదెల అనే గ్రామంలో జరిగే కథ ఇది. గ్రామంలో భార్య రాధ (హెబ్బా పటేల్) చేతిలో హత్యకు గురైన తిరుపతి (వశిష్ఠ ఎన్ సింహా) ఆత్మ, ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది.

గ్రామంలో తిరుపతి ప్రేతాత్మ నవ వధువులను అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడని ఓదెల గ్రామస్తులకు తెలుస్తుంది. తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి, తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడుస్తుంది అనేది ఈ సినిమా కథ.

# యుద్ధం వద్దు

## - సినీ నటి సంజనా గల్రానీ



భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న ప్రస్తుత తరుణంలో, పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో, తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన నటి సంజన గల్రానీ సోషల్ మీడియా వేదికగా చేసిన కొన్ని వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ఆమె శాంతియుత పరిష్కారాన్ని ఆకాంక్షిస్తూ, యుద్ధం వల్ల కలిగే నష్టాలపై తన ఆందోళనను వ్యక్తం చేశారు. "నేను పూర్తి దేశభక్తురాలిని, కానీ అదే సమయంలో నేను సంపూర్ణ శాంతి ప్రేమికురాలిని. చిన్న లేదా పెద్ద యుద్ధం వచ్చే సూచనలు దేశ ప్రతిష్ఠకు మంచిది కాదు. ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది, అంతర్జాతీయ పర్యాటకులపైనా ప్రభావం చూపవచ్చు. యుద్ధంలో పాల్గొన్న దేశానికి కలిగే నష్టం అపారమైనది. త్వరలోనే అంతా ప్రశాంతంగా ముగిసిపోతుందని నేను ఆశిస్తున్నాను. జై హింద్" అని పేర్కొన్నారు. సంజన చేసిన ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వ్యాపించాయి. వీటిపై నెటిజన్ల నుంచి భిన్నమైన స్పందనలు వస్తున్నాయి. కొందరు ఆమె అభిప్రాయాన్ని సమర్థిస్తుండగా, మరికొందరు తీవ్రంగా విమర్శిస్తూ కామెంట్లు పెడుతున్నారు. దేశభక్తిని చాటుతూనే శాంతిని కోరుకోవడం సమంజసమే అయినా, ప్రస్తుత సున్నితమైన పరిస్థితుల్లో ఇటువంటి వ్యాఖ్యలు చేయడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కన్నడ చిత్ర పరిశ్రమకు చెందిన సంజన, 2005లో తరుణ్ హీరోగా నటించిన 'సోగ్గాడు' సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత ప్రభాస్ నటించిన 'బుజ్జిగాడు' చిత్రంలో సెకండ్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు పొందారు. రాజశేఖర్ 'సత్యమేవ జయతే', శ్రీకాంత్ 'దుశ్శాసన', 'సర్దార్ గబ్బర్ సింగ్' వంటి పలు తెలుగు చిత్రాల్లో ఆమె నటించారు. కాగా, గతంలో సంజన డ్రగ్స్ కేసులో ఆరోపణలు ఎదుర్కొని, కొంతకాలం జైలు జీవితం కూడా గడిపిన విషయం తెలిసిందే. వ్యక్తిగత జీవితంలో, సంజన 2020 లాక్‌డౌన్ సమయంలో బెంగళూరుకు చెందిన వైద్యుడు అజీజ్ పాషాను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు 2022లో ఒక కుమారుడు జన్మించగా, ప్రస్తుతం ఆమె మరోసారి గర్భవతిగా ఉన్నట్లు సమాచారం.

### జర్నలిస్టుల సమస్యలపై ఎంపీ రఘునందన్ రావు దృష్టికి

## తీసుకెళ్లిన జర్నలిస్ట్ భువన్ కుమార్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మెదక్ పట్టణంలోని కొత్తగా నిర్మించిన జర్నలిస్టు కాలనీ కి సంబంధించిన సమస్యల గురించి ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు దృష్టికి తీసుకెళ్లి పలు సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరిన జర్నలిస్టు భువన్ కుమార్ ఈ సందర్భంగా జర్నలిస్టు భవన్ కుమార్ మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరుకాగా జర్నలిస్టుల సమస్యలపై చెప్పడం జరిగిందన్నారు జర్నలిస్టు కాలనీలో నీటి సమస్య, దొంగతనాలు కాంట్రాక్టర్ మోసం పై వివరించడం జరిగిందన్నారు ఇళ్ల పట్టాల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అర్హులైన 24 మంది జర్నలిస్టులకువెంటనే పట్టాలి ఇప్పించాలని కోరడం జరిగిందన్నారు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆగిపోయిన ఇళ్లను పునర్ ప్రారంభించాలని, పాత కాంట్రాక్టర్ స్థానంలో కొత్త కాంట్రాక్టర్ ను ఏర్పాటు చేసి సమస్యలు త్వరగా తిన పూర్తిచేసే విధంగా ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హామీ ఇచ్చినట్టుగా తెలిపారు.

### ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి

## జయంతి ఉత్సవాలు



మంథని( ప్రశ్న న్యూస్) వాసవి మాత జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలో గురువారం ఆర్యవైశ్య సంఘం, వాసవి మాత దేవాలయ కమిటీ, మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనం చేసుకున్నారు. పట్టణ సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు, కొమరవెల్లి విజయకుమార్, వోల్లాల సత్యనారాయణ, రాచర్ల నాగరాజు, వోల్లాల నాగరాజు, రావికంటి చంద్రమౌళి, కొమురవెల్లి జయన్న, రావికంటి మనోహర్, ఎల్లంకి ప్రభాకర్, నరేంద్రుల శేఖర్, కిషన్, అశోక్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### భూ సమస్యల సత్వర పరిష్కారానికై

## రెవెన్యూ సదస్సులు

**- అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**



గద్వాల్ (ప్రశ్న న్యూస్) భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా ఇటిక్యాల మండలంలోని సతర్ల గ్రామంలో నిర్వహించిన సదస్సులలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి అర్జీలను స్వీకరిచి, సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ భూభారతి విధివిధానాల గురించి,చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు.ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. మేధావులు, అధికారులు అధ్యయనం చేసి, డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు.

చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.ఈ సదస్సుల్లో మాత్రం రైతులు ఎటువంటి ఫీజు లేకుండా తమ హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన ఇటిక్యాల మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని మిగితా మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్డీఓ శ్రీనివాస రావు,ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప, ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్,రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు

### కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో

# ప్రజలకు చేరువ చేయాలి.

**- ఆర్గానిక్. ఫామింగ్, వ్యవసాయ పనిముట్లపై రైతులు మొగ్గు చూపాలి**

**- జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిష) సమావేశంలో**

**- మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు**






మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధ్యక్షతన కలెక్టరేట్ లో నిర్వహించడం జరిగింది ఈ దిశ సమావేశానికి పార్లమెంటు సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎష్బి ఎం డైరెక్టర్ సురేష్ బాబు తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.విద్యా, వైద్యం, వ్యవసాయం పరిశ్రమలు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా ఎం.పీ సమీక్షించారు.ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నలు సమాధానాలు రూపంలో అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు.విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి , ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రత్యేక క్లినిక్ చేయడానికి క్లీనింగ్ యంత్రాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాకు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టి పూర్తిచేసిన పనులకు గాను కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపీ దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ నిధుల నుండి మండలాల్లో ప్రతి మండలానికి 02 అంగన్వాడి సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి 20 లక్షల వ్యయం సరిపోవటం లేదని అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ కి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లప్రో స్కోపీ కావాలని ఈ సమావేశంలో మెడికల్ సూపర్డెంట్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.నర్సాపూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025.26 లో శాంక్షన్ అవుతుందని తెలిపారు.వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు జిల్లాలో పత్తి కొనుగోలు, సన్నవర్ కొనుగోలు మార్కెటింగ్, సంబంధిత విషయాలు, వడ్ల కొనుగోలు నిర్వహణ రైతుల ఎకౌంట్లో 48 గంటల్లో డబ్బులు జమ విషయాలు వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల ద్వారా ఆరా తీశారు జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఆర్గానిక్ ఫామింగ్, వ్యవసాయ పనిముట్లు పై రైతులు మొగ్గు చూపేలా అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచార కల్పించాలని ఎంపీ ఆదేశించారు.మార్కెటింగ్ కమిటీలు, నాబార్డ్ గోదాము వివరాలపై సుదీర్ఘ వివరణ ఇవ్వాలని అన్నారు.జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుల వివరాలు రేషన్ కార్డు లబ్ధిదారులకు పారదర్శకంగా సన్న బియ్యం సరఫరా, రైస్ మిల్లులో తనిఖీ వివరాలు పిడిఎస్ బియ్యం అమ్ముకున్న విషయంలో కేసు నమోదు మిల్లులను సీజ్ చేయడం సంబంధిత విషయాలను సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానమంత్రి సిరీస్ పథకం అమలు మంజూరైన నిధులు ,లైబ్రరీ, పిల్లలకు విజ్ఞాన విహారయాత్రలు వెచ్చించిన అంశాలను వాటిపై చర్చించారు.జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం సమర్థవంతంగా అమలుతీరును అడిగి తెలుసుకున్నారు నేషనల్ హైవే ద్వారా చేపట్టిన మెదక్ సిద్దిపేట రోడ్డు, స్టేజ్ వన్ ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో నేషనల్ హైవే, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు గుమ్మడిదలహ నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765 డి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో అంగన్వాడి సెంటర్స్ ద్వారా చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని బాల్య వివాహాలను నిర్మూలించడానికి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు సుకన్య సమృద్ధి యోజన పథకం 40 నందిని ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందని, ఐసిడిఎస్ టీచర్ల ద్వారా పదవ తరగతిలో పాసైన విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు సంక్షేమ శాఖ అధికారి హైమావతి ఎంపీ గారికి వివరించగా అంగన్వాడీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బలోపేతం చేసే దిశగా ముందుకు పోవాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతోమోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలనిజిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామపంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరించగా ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన అనేది భారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకం . ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని సమర్థ నిర్వహణకు తగ సూచనలు చేశారు.విద్యుత్ శాఖ ద్వారా ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్మెంట్ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు .ఇరిగేషన్ శాఖ ద్వారా ట్రిబుల్ ఆర్ పథకం అమలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా , భూగర్భ జల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాల పరిస్థితి, గ్రౌండ్ వాటర్ తగ్గకుండా తీసుకోవాల్సిన చర్యలు, అన్ని ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు జిల్లాలో మున్సిపాలిటీల పనితీరు శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తదితర విషయాలపై సమావేశాల ద్వారా చర్చించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని కేంద్ర అభివృద్ధి పథకాల కార్యక్రమాల పురోగతిపై చర్యలు తీసుకుంటామన్నారు.10 వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిందని,బాల్యవివాహాలను, డ్రాప్ అవుట్లను అరికట్టేందుకు పదవ తరగతి పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి

**- ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి.**

**ప్రాథమిక టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



పలమనేరు (ప్రశ్న న్యూస్) స్థానికంగా మనకున్న అవకాశాలను అంది పుచ్చుకుని మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా సాధికారత లో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాథమిక టైలరింగ్ శిక్షణను పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం యొక్క ఉద్దేశాన్ని డిఆర్డిఏ పిడి శ్రీదేవి మహిళలకు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగకరమైందన్నారు. ప్రాథమిక టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళలకు కుట్టు డిజైన్ నైపుణ్యాల అందించడంతో వారికి ఆర్థిక మహిళా సాధికారత కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా ఆర్థిక స్వావలంబనతో పాటు తక్కువ పెట్టుబడితో జీవనోపాధి అవకాశాలు, గ్రామీణ , పట్టణ పేద మహిళలకు ఆదాయ మార్గంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో టెక్స్ టైల్ పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద కంపెనీలు ముందుకు వస్తున్నాయని దీంతో వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణ రెడ్డి, ఎంపీడీఓ ఖాదర్ భాషా, బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, నాయకులు నాగరాజు రెడ్డి, అర్బీసి కుట్టి, గిరిబాబు, ఖాజా, నాగరాజు,మదన్, కిరణ్, బీఆర్సీ కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హనుమకొండ (ప్రశ్న న్యూస్) రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య నిర్వాహకులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. నడికుడ మండలంలోని చర్లపల్లి లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ నారాయణ, తహసీల్దార్ నాగరాజు, ఎపిఎం రమాదేవి, ఎఇఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

### తల్లీ ,తండ్రిని కోల్పోయిన పిల్లలకు

## జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది : కలెక్టర్ హర్ష

పెద్దపల్లి (ప్రశ్న న్యూస్ ) స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి, తండ్రి లేని పిల్లలు వారి సంరక్షకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ జిల్లాలో తల్లీ తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని కలెక్టర్ హర్ష అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రినీ కోల్పోయిన పిల్లలు వారి సం రక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలు తమ చదువుల్లో ముందుండాలని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ప్రతి నిత్యం ఐ. సి. పి.ఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు. పిల్లలందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098 కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు,



రజిత, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

# వాడిపోతున్న ఉద్యమ గులాబీ.?



## - వారసత్వ పోరు.. వ్యూహాల్లో బేజారు

హైదరాబాద్
(ప్రశ్న న్యూస్)
తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ పార్టీలో తెగువ కనిపించేది. తెలంగాణ రాష్ట్ర సాధన వరకూ "తగ్గేదే లేదు" అనే పట్టుదల పార్టీలో కనిపించేది. తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కొన్ని తప్పులు చేసినా అదే ధైర్యాన్ని కనబరిచింది. అయితే 2023లో అధికారం కోల్పోయిన తర్వాత పార్టీలో మునపటి దూకుడు కనపడటం లేదు. తన మూలాలను విడిచిపెట్టి నేల విడిచి సాము చేస్తున్నట్టు కనపడుతోంది. దీనికి తోడు ఇటీవల హన్మకొండలో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ తర్వాత పార్టీలో మూడు ముక్కలాటతో ముసలం మొదలైందనే చర్చ కూడా ప్రారంభమైంది. కానీ, పార్టీలో ఈ ముసలం వెనుక నాలుగో ముక్క కూడా ఉందనేది ఒక వాదన. పార్టీలో ఆధిపత్యం కోసం జరుగుతున్న ఈ మ్యూజికల్ చైర్స్ గేమ్ అడ్డుకోకపోతే, అది బీఆర్ఎస్ మనునగడకే ప్రమాదంగా మారొచ్చు.

### - కురుక్షేత్ర యుద్ధం కూడా

కురుక్షేత్ర యుద్ధం కూడా కుటుంబ కలహాలతోనే మొదలైంది. కుటుంబ కలహాలతో ఎన్నో రాచరిక కుటుంబాలు, రాజకీయ కుటుంబాలు పతనమయ్యాయనే చరిత్రలు వేల పుస్తకాలు చదివిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు తెలియంది కాదు! ఆంధ్రప్రదేశ్లో షర్మిల, విజయమ్మ, వివేకానంద రెడ్డి కూతురు సునీతలు వైసీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేయడం వల్ల ఆ పార్టీకి
గత అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర నష్టం జరిగింది. షర్మిల లాభం పొందకపోయినా, జగన్కు నష్టం కలిగించింది. ఇదే విధంగా కవిత లేదా హరీశ్ బీఆర్ఎస్ను వీడితే వారికి లాభం కలగకపోయినా బీఆర్ఎస్కు మాత్రం నష్టమే జరుగుతుంది. కాబట్టి, కేసీఆర్ చొరవ తీసుకుని పార్టీలో నెలకొన్న మనస్పర్థలు తగ్గించాలి.

### -పోటీ ఇప్పటిది కాదు

బీఆర్ఎస్ లో కేటీఆర్, హరీశ్, కవిత మధ్య పోటీ కొత్తగా పుట్టింది కాదు. వారు ముగ్గురూ నిత్యం ఫస్ట్ ర్యాంక్ కోసం పోటీ పడే విద్యార్థుల్లాగే కనిపిస్తుంటారు. 'ఎక్స్'లో కేటీఆర్కి 46 లక్షలు, హరీశ్ రావుకు 14 లక్షలు, కవితకు 13 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఈ ముగ్గురూ రోజూ పోటీ పడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులపై ట్వీట్స్ చేయడమే కాకుండా, వీడియో సందేశం విడుదల చేయడం, మీడియా సమావేశాలు ఏర్పాటు చేయడంలో బిజీగా ఉంటారు. ఈ ముగ్గురికీ మద్దతుగా పబ్లిక్ రిలేషన్ సిబ్బంది, యూట్యూబ్ చానెల్స్, జర్నలిస్టు సర్కిళ్లు ఉన్నాయి. పార్టీలో నెలకొన్న ఆధిపత్య వాతావరణాన్ని తట్టుకునేలా వీరు ఈ సోషల్ మీడియా వేదికలను విరివిగా వినియోగిస్తున్నారు కానీ, పార్టీ మీద ప్రేమతో చేస్తున్నట్టుగా ఎక్కడా అనిపించదు.

### - ఎల్కతుర్తితో మొదలు

తెలంగాణ ఉద్యమ సమయంలో గానీ, అధికారంలో ఉన్నప్పుడు గానీ వీరి మధ్య విభేదాలున్నట్లు వార్తలున్నా వాటికి బలం చేకూర్చే సంఘటనలేమీ జరగలేదు. అయితే ఇంతకాలం అంతర్గతంగా ఉన్న వీరి మధ్య విభేదాలు ఇటీవల హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన పార్టీ రజతోత్సవ సభతో వీధికెక్కాయి. తొలుత రజతోత్సవ సభ నిర్వాహణ బాధ్యతలు హరీష్కు అప్పగించి, తర్వాత కేటీఆర్ను తెరమీదకు తెచ్చారు. ఈ బహిరంగ సభ కోసం ఇచ్చిన ప్రకటనల్లో కేవలం కేసీఆర్, కేటీఆర్ ఫొటోలే పెట్టారు. సభా వేదిక మీద కూడా కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు మాత్రమే ప్రదర్శించారు. ఇక రజతోత్సవ సభ తర్వాత కవిత ప్రసంగాల్లో మార్పు కనిపిస్తోంది. 'భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చింది. సామాజిక తెలంగాణ రాలేదు" అని చేసిన వ్యాఖ్యలు కేసీఆర్ మీదకు వదిలిన బాణంగా చూడొచ్చు.
రజతోత్సవ సభలో జరిగిన అవమానం కారణంతోనే ఆమె తిరుగుబాటు వ్యాఖ్యాలు చేసిందని అనుకోలేం. ఎప్పటినుంచో ఆమెలో అసంతృప్తి ఉండొచ్చు. బహుశా లిక్కర్ కేసు ఆరోపణలతో జైలులో ఉన్నప్పుడు ఆమెకు మద్దతుగా కేసీఆర్ చురుగ్గా వ్యవహరించలేదనే అసంతృప్తి కవితలో ఉండొచ్చు. జైలు నుంచి వచ్చాక కవిత సైలెంట్గా ఉంటారనే అభిప్రాయం పార్టీలో కొందరిలో ఉన్నా, ఆమె దానికి భిన్నంగా రెట్టించిన ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లారు. కవిత కేసీఆర్ కూతురుగానే పరిచయం అయినా ఆమె తెలంగాణ ఉద్యమంలో జాగృతి ద్వారా కీలక పాత్ర పోషించారు.
ఈ నేపథ్యంతోనే ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చినప్పుడు అందరికంటే ఎక్కువగా పోరాటం చేశారు. అయితే, దీనికి కేసీఆర్ నుంచి, బీఆర్ఎస్ శ్రేణుల నుంచి ఆశించిన మద్దతు లభించలేదు. ఈ విషయంపై పార్టీ స్టాండ్ తెలియక, బీఆర్ఎస్ కార్యకర్తలు గందరగోళానికి గురయ్యారు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్కు తామే ప్రత్యామ్నాయం అని చెప్పుకుంటున్న బీజేపీ "3ఎం ఫార్ములా" తో "మున్నూరుకాపు, ముదిరాజ్, మాదిగ" సామాజిక వర్గాలను ఒక్కతాటి పైకి తెస్తూ రాజకీయ వ్యూహాలను రచిస్తోంది. కాంగ్రెస్ మొదటిసారి బీసీ ఓట్ల కోసం రకరకాల వ్యూహాలు రచిస్తోంది. దీనిపై కవిత ఫూలే పేరుతో బీసీలను ఆకర్షించే ప్రయత్నం చేస్తుంటే, సొంత పార్టీ వాళ్లే ఆమెను వెనకకు లాగుతున్నారు.కవిత కార్యక్రమాలు పెట్టుకున్న సమయంలోనే ఈ మధ్య కేటీఆర్ కూడా ప్రెస్ మీట్స్ పెట్టడం గమనించవచ్చు. ఇవన్నీ కేసీఆర్ ఆదేశాలతోనే జరుగుతున్నాయని ఆమె అనుకుంటూ ఉండొచ్చు. తాను ఆరోగ్యంగా ఉన్నానని కేసీఆర్ పదేపదే చెప్పినప్పటికీ, వారసత్వం గురించి చర్చ ఎందుకు లేవనెత్తారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఆయన సీఎంగా ఉన్న సమయంలోనూ పార్టీలో ఈ చర్చ అనవసర గందరగోళాన్ని సృష్టించింది. 2023
ఎన్నికల ముందు కేసీఆర్ ఆరోగ్యం గురించి పుకార్లు, ఆయనను బలహీనంగా చిత్రీకరించే ప్రయత్నాల వల్ల వారసత్వ పోరు తెరమీదకు వచ్చింది. రజతోత్సవ సభ సమయంలో కూడా ఆయన హెలికాప్టర్ ఎక్కేటప్పుడు నీరసంగా ఉన్నట్టు చిత్రించే ప్రయత్నం చేశారు. ఈ నాలుగో ముక్కే పార్టీలో కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్ మధ్య గోడ కడుతున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. ఎన్టీఆర్ 1994లో భారీ విజయం సాధించిన తర్వాత లక్ష్మీ పార్వతి ఆయనను బలహీనంగా చూపిస్తూ పెత్తనం చెలాయించడం వల్లనే టీడీపీలో తిరుగుబాటుకు దారితీసింది. ఇప్పుడు కేసీఆర్ చుట్టూ ఉన్న కొందరు ఆయనను బలహీనంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ పేరు చెప్పుకుని పెత్తనం చేస్తుండటంతో క్యాడర్లో రోజురోజుకు అసంతృప్తి పెరుగుతోంది.

### - కేసీఆర్ తరువాత ఎవరు?

"బీఆర్ఎస్లో కేసీఆర్ తర్వాత ఎవరు?" అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టం. ఎవరేమనుకున్నా, ఎన్ని లెక్కలు వేసినా కేటీఆర్, హరీశ్, కవిత ముగ్గురూ పార్టీకి కవచకుండలాల్లాంటి వారు. కేటీఆర్ మంత్రిగా ఐటీ, పారిశ్రామిక రంగంలో విజయాలు సాధించి బలమైన ఇమేజ్ నిర్మించుకున్నారు. హరీశ్రావు 2001 నుంచి కేసీఆర్ వెన్నంటే ఉంటూ, ఉద్యమ నాయకులకు చేరువై గ్రామీణ స్థాయిలో మాస్ ఫాలోయింగ్ పెంచుకున్నారు. కవిత బతుకమ్మను ప్రపంచ వ్యాప్తం చేయడంతో పాటు ఉద్యమ కాలంలో తెలంగాణ జాగృతి ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ఎంపీగా ఎన్నికయ్యాక ఢిల్లీలో రాజకీయ పరిచయాలను పెంచుకున్నారు. ఈ ముగ్గురు నేతలకూ జనాకర్షణతో పాటు ప్రసంగాలతో ఆకట్టుకునే సమ్మోహన శక్తి ఉంది. ఒక్కొక్కరిలో ఒక్కో ప్రత్యేకమైన బలం ఉండడంతో ఈ ముగ్గురు ఐక్యంగా ఉంటే, పార్టీకి బలమే. లేకపోతే నష్టమే. ఈ ముగ్గురి మధ్య కలహాలకు కారణం కేసీఆర్ వ్యవహార తీరే కారణమని చెప్పడానికి అనేక ఉదంతాలున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 88 సీట్లతో ఘన విజయం సాధించడంతో తనకు తిరుగే లేదని కేసీఆర్ భావించారు. తానే సుప్రీం అన్నట్టుగా ఒక్కరే ప్రమాణ స్వీకారం చేశారు. 2001లో పార్టీ స్థాపించిన నాటి నుంచి తన వెన్నంటే ఉన్న మేనల్లుడు, సీనియర్ నాయకుడు హరీశ్ రావును మంత్రివర్గంలోకి తీసుకోలేదు. ఇదే సమయంలో ఏకపక్షంగా తనయుడు కేటీఆర్ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేశారు. ఈ ఘటనలతో ఆయన తన వారసుడిగా కేటీఆర్ను ప్రమోట్ చేయడమే కాకుండా, పార్టీలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్టు స్పష్టంగా బయట పడింది. కేసీఆర్ ధోరణిని ప్రజలు ఓర్చుకోలేకపోయారు. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆరు నెలల వ్యవధిలోనే జరిగిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో తమ కోపాన్ని చూపించడంతో బీఆర్ఎస్ ఎంపీ స్థానాలు 11 నుంచి 9కి పడిపోయాయి. అయినా కేసీఆర్ తన ధోరణిని మార్చుకోకుండా తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి, పార్టీలో కీలక నేతగా ఎదిగిన ఈటెల రాజేందర్ను పార్టీ నుంచి గెంటేయడంతో బీఆర్ఎస్ పై వ్యతిరేకత పెరిగింది.

### - అప్పటి నుంచే బలహీనంగా

కేసీఆర్ ధోరణితో బీఆర్ఎస్ కంచుకోటలుగా ఉన్న దుబ్బాక, హుజురాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పార్టీ ఓటమిని మూటగట్టుకుంది. ఎల్కతుర్తి రజతోత్సవ సభ విజయవంతానికి అంతా తానే కారణమని కేటీఆర్ భావిస్తున్నా, అది పార్టీ సమిష్టి కృషి. స్వయానా కేసీరే బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కేటీఆర్ గతంలో మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జీహెచ్ఎమ్సీ ఎన్నికల్లో పార్టీ ఓటమి, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్న సమయంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమికి ఆయన బాధ్యత వహించాల్సి ఉంటుంది. బీఆర్ఎస్లో బలమైన నాయకులుగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, జూపల్లి కృష్ణారావు, వేముల వీరేశం వంటి నేతలను కూడా 2023 ఎన్నికలకు ముందు అవమానకరంగా బయటకు పంపడంతో ఆ పరిణామాలు పార్టీకి భారీ నష్టం కలిగించాయి.

"తెలంగాణ తెచ్చిన కాబట్టి, జీవిత కాలం నేనే సీఎం" అన్నట్టు కేసీఆర్ వ్యవహరించి, పార్టీలో ప్రజాస్వామ్యం లేకుండా
చేశారు. ఫలితంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లకు పడిపోగా, 2024 లోక్ సభ ఎన్నికల్లో 17 సీట్లలో ఒక్క స్థానం కూడా గెలవకపోవడమే కాకుండా, పార్టీ ఓటు షేర్ 41.29 శాతం నుంచి 16.68 శాతానికి దిగజారింది. కేటీఆర్, హరీశ్ రావు, కవిత విడివిడిగా వ్యవహరించిన పలు సందర్భాల్లో బీఆర్ఎస్కి ఓటమే ఎదురయ్యింది. కేటీఆర్ ఇన్చార్జీగా ఉన్న కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోయారు. హుజురాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో హరీశ్కు బాధ్యతలు అప్పగించినప్పుడు కూడా ఓటమి తప్పలేదు. అయితే, మునుగోడు, నాగర్జునసాగర్ ఉపఎన్నికల్లో ఎవరికీ ఇంచార్జీ బాధ్యతలు అప్పగించకపోవడంతో, అందరూ సమిష్టిగా పనిచేయడం వలన ఈ రెండు చోట్లా బీఆర్ఎస్ విజయం సాధించింది.

### - పనిచేయని వ్యూహాలు

1983లో ఇండిపెండెంట్గా పోటీ చేసి 877 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిన కేసీఆర్ దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత మళ్లీ 2023లో కామారెడ్డిలో ఓటమి చవిచూశారు. ఆయన కామారెడ్డిలో ఎందుకు పోటీ చేశారో ఇప్పటికీ ఎవరికీ తెలియదు. అంతేకాక ప్రతిపక్ష పార్టీ పాత్రలో కూడా వ్యూహాత్మక తప్పిదాలు చేస్తున్నారు. లోక్సభ ఎన్నికల్లో రంజిత్ రెడ్డికి, కడియం కావ్యకు బీఆర్ఎస్ టికెట్లిచ్చినా వాళ్లు పార్టీ వీడి కాంగ్రెస్ నుండి పోటీ చేశారు. ఇతర స్థానాల్లో కూడా బలహీనమైన అభ్యర్థులను నిలబెట్టిన పార్టీ ఓటమిని మూటగట్టుకుంది. సొంత జిల్లా మెదక్ ఎంపీ స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయారు. కంటోన్మెంట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మరణించడంతో జరిగిన ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సానుభూతితో గెలవాల్సి ఉన్నా ఓడిపోయింది. ఇటీవల జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉన్నా పోటీ చేయకుండా బీజేపీ నెత్తిన పాలు పోశారు. ఉద్యమ సమయంలో ధైర్యంగా పలు ఉప ఎన్నికలను ఎదుర్కొన్న బీఆర్ఎస్ ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేయడానికేవెనుకంజ వేస్తుంది. బీఆర్ఎస్ చేస్తున్న తప్పులతో బలపడుతున్న బీజేపీ నుంచి కూడా బీఆర్ఎస్కు ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్కు గట్టి పోటీ ఇవ్వకపోతే, బీఆర్ఎస్ మరింత బలహీనపడడం ఖాయం. తెలంగాణ సాధకుడిగా, ఉద్యమ నేతగా, పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్పట్ల ఎవరికీ అభ్యంతరం లేదు. ఉద్యమ కాలంలో, అధికారంలో ఉన్నప్పుడు పార్టీని ధిక్కరించినా కేసీఆర్కు ఏమీ కాలేదు. కేసీఆర్ మొదటి నుంచి "బాస్ ఈజ్ ఆల్వేస్ రైట్" అనే ధోరణితో పార్టీ నడపుతూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్నారు. ఈ విషయాన్ని గ్రహించకుండా అదే నియంతృత్వ ధోరణితో వెళ్తే బోల్తాపడే ప్రమాదం ఉంది. బీఆర్ఎస్ 2014 నుంచి ఎమ్మెల్యే కేంద్రంగా రాజకీయాలు నడిపింది. దీంతో పార్టీలో కొత్త నాయకత్వం రాకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తల
నెట్వర్క్ బలపడలేదు. ఓడిపోయినా ఇప్పటికీ మాజీ ఎమ్మెల్యేల చుట్టే క్షేత్రస్థాయిలో రాజకీయాలు నడుస్తుండటంతో పార్టీలో రోజురోజుకు అసమ్మతి పెరుగుతోంది.

### - ఎదుగుదలకు ఇవే అడ్డం

పార్టీలో కేసీఆరే ఈ ముగ్గురి మధ్య పోటీని ప్రోత్సహిస్తున్నారన్న అనుమానాలు శ్రేణుల్లో బలపడుతున్నాయి. పార్టీలో అంతర్గత కలహాలు పార్టీ ఎదుగుదలకు అడ్డుపడతాయి. కేసీఆర్ పార్టీని తెలంగాణ భవన్ నుంచి నడపకుండా ఫామౌజ్ నుంచి నడుపుతున్నారు.

అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేతగా తెచ్చుకుంటున్నారు. పీఏసీ ముందుగా హరీశ్ రావుకి ఇస్తామని చెప్పారు. కానీ దానిమీద సరైన పోరాటం చేయకపోవడంతో బీఆర్ఎస్ నష్ట పోయింది. అసెంబ్లీకి రాకుండా వ్యూహాత్మకంగా తప్పిదం చేస్తున్న కేసీఆర్ పార్టీ రజతోత్సవ సభలో కేటీఆర్, హరీశ్ ను పిల్లలంటూ వ్యాఖ్యానించడంతో వాళ్ల స్థాయిని తక్కువ చేసినట్టయింది. మరోవైపు అసెంబ్లీలో పార్టీ చేసే యుద్ధానికి సైన్యాధికారి రాడు.కమాండర్ ఎవరో తెలియదు. అంతేకాక ఇప్పటికీ బీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీకి కార్యవర్గమే లేదు. ఇప్పటిదాక అవసరం రాలేదుగానీ, విప్ ఎవరిస్తారో కూడా తెలియదు. అసెంబ్లీలో పార్టీ పరిస్థితి అంతా గందరగోళమే.

2023 ఎన్నికల తర్వాత రాష్ట్ర జిల్లా కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీలను కూడా రద్దు చేశారు. ఇప్పటి వరకూ వాటిని పునరుద్ధరించ లేదు. పార్టీ రజతోత్సవ బహిరంగ సభ సక్సెస్ అయ్యిందని బీఆర్ఎస్ చంకలు గుద్దుకుంటే సరిపోదు. గతంలో ఏపీలో జగన్ సిద్ధం సభలకు కూడా జనం భారీగా వచ్చారు. సభలకు జనం రావడం ప్రజా మద్దతుకు కొలమానం కాదు. అధికార కాంగ్రెస్కు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయంలో కుటుంబ కలహాలతో పార్టీలో విభేదాలు పెరుగుతున్నాయి. అంతర్గత కలహాలతో పార్టీ బలహీనపడితే జాతీయంగా కూడా కేసీఆర్ కు నష్టమే. ఈ నాలుగు ముక్కలాట పోరుకు వీలైనంత త్వరగా కేసీఆర్ ముగింపు పలకపోతే పార్టీ ముక్కలయ్యే ప్రమాదం ఉంది.

# పేదవాడి వెలుగుకి వెల కట్టిన లైన్ మెన్

**- 50,000 లంచం డిమాండ్ చేసిన అసిస్టెంట్ లైన్మెన్**

**పరారీలో అసిస్టెంట్ లైన్మెన్ శివ మల్లేష్ - విద్యుత్ శాఖలో భారీగా లంచాలకు తెగబడ్డ ఎఈ లు, లైన్ మెన్ లు**








**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది లంచాల కోసం ఎంతటి లుచ్చ పనైనా చేస్తారనడానికి హైదరాబాద్ అంబర్ పేట ప్రాంతంలో చోటు చేసుకున్న సంఘటననే ఓ ఉదాహరణ!అసలే మధ్యతరగతి కుటుంబాలకు బతుకు భారమై, జీవితమనే సముద్రాన్ని ఈదలేక అలసిపోతున్నారు.అయిన కూడా కొంత మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారు చిన్న పెద్ద తేడా లేకుండా కావాల్సింది సమర్పించుకుంటే చాలు మీ పని చిటికెలో చేసి పెడుతామన సెలవిస్తున్నారు.జంటనగరాల్లో ప్రజలు కూళి నాలి చేసుకొని జీవితాన్ని కొనసాగిస్తున్నారు.మరి కొందరు ఆర్థిక ఇబ్బందులతో పరలోకానికి పయణమౌతున్నారు.మోండి వాళ్ళు జీవితాన్ని ఛాలెంజ్ గా తీసుకుని నిలబడి వారి సత్తాను చాటుతున్నారు.ఈ నేపథ్యంలో అంబర్ పేట ప్రాంతంలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఆటో డ్రైవర్ తన నివసిస్తున్న ఇంట్లో కరెంట్ మీటర్ చెడిపోవడంతోఅంబర్ పేట డివిజన్ విద్యుత్ అధికారులను ఆశ్రయించాడు."కొత్త మీటర్ కావాల బాబు"అంటూ యాభై వేల లంచం ఆశించిన అసిస్టెంట్ లైన్ మెన్ శివ మల్లేష్.ఏం చేయాలో అర్థం కాని సదరు ఆటో డ్రైవర్.ఇంత పెద్ద మొత్తం తనతో కాదని, ఒకవేళ అంత డబ్బు ఉంటే కొత్త ఆటో కొనుక్కునే వాన్ని ఇదే సమస్య రా భగవంతుడా అంటూ ఆవేదనతో అయోమయంలో పడ్డాడు.నా జీవితంలో వెలుగులు నింపాల్సిన అధికారులు,చీకటికిచిరునామచేస్తే,వారి నిజ జీవితంలో కూడా వెలుగులు పోయి చీకటి అలుముకుంటే ఎలా ఉంటుందో చూడాలి.అలాగే ఇలాంటి ఇబ్బందులు ఏ నిరుపేద కుటుంబంలో చోటు చేసుకోవద్దంటూ ధైర్యంగా "అవినీతి నిరోధక శాఖ" అధికారులను కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వ్యక్తం చేశాడు.సదరు ఆటో డ్రైవర్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన "అనిశా"అధికారులు.ఇంటికి కొత్త కరెంటు కనెక్షన్ లంచం డిమాండ్ చేసిన అంబర్పేట్ అసిస్టెంట్ లైన్మెన్ శివ మల్లేష్.లంచం తీసుకుంటూ పట్టుబడ్డ లైన్మెన్ సహాయకుడు పారిపెల్లి సంతోష్,విషయం తెలియగానే పరారీలో అసిస్టెంట్ లైన్మెన్ శివ మల్లేష్.ఇంటికి పాత మీటర్ పనిచేయకపోవడంతో కొత్త మీటర్ బిగించిన శివ మల్లేష్.కొత్త మీటర్ తో పాటు పాత మీటర్ కు కూడా కనెక్షన్ ఇస్తాను అని చెప్పి ఆఫీసుకు పిలిపించుకొని 50వేలు లంచం డిమాండ్ చేశాడు.ఎదుటి వ్యక్తి ఆటోడ్రైవర్ గా పని చేస్తున్నాను నేను అంతగా లంచం ఇవ్వలేనని మొరపెట్టుకున్నా వినని శివ మల్లేష్.చివరకు 30 వేలకు బేరం కుదుర్చుకున్న శివ మల్లేష్, నిన్న సాయంత్రం శివ మల్లేష్ పారిపెల్లి సంతోష్ మధ్యవర్తితో డబ్బులు అలీ కేఫ్ చౌరస్తాలోని ఒక హొటల్ కు రప్పించుకొని అతనికి ఇవ్వమని చెప్పి తను బయట ఉన్నాడు.మధ్యవర్తికి డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు వలవేసి పట్టుకున్నారు.పక్కనేఉండి విషయాన్ని గమనించి అక్కడినుండి పరారైన శివ మల్లేష్.ఏసీబీ అధికారులు విద్యుత్ కార్యాలయానికి వచ్చి పలు వస్తువులను స్వాధీనం చేసుకొని మధ్యవర్తిని అరెస్టు చేసి తీసుకెళ్లారు.శివ మల్లేష్ కొరకు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ హైదరాబాద్ గంగసాని శ్రీధర్ తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588